


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :47 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 08 -అక్టోంబర్- 2025

## ఆన్‌లైన్‌లో తన డీప్‌ఫేక్ వీడియోలు ఉన్నాయని చెప్పిన నిర్మలా సీతారామన్

- ❖ఏఐతో గొంతులు, గుర్తింపు మార్చి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరిక
- ❖పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్
- ❖యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్
- ❖ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉందని ధీమా




ఢిల్లి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం




హాజరైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ, మజ్లిస్ సహా వివిధ పార్టీల ప్రతినిధులు

పార్టీల ప్రతినిధులతో ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం

ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణలతో ఉప ఎన్నికలు ఉంటాయని వెల్లడి

## ఆ వివరాలు సమర్పించండి' - బిహార్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు




### అక్టోబర్ 9 నాటికి పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని ఆదేశం

ఢిల్లి : బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా తొలగించిన 3.66 లక్షల ఓట్ల వివరాలను వెల్లడించాలని ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అక్టోబర్? 9 నాటికి పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. జస్టిస్? సూర్యకాంత్?, జస్టిస్ జోమల్యా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. దీనిపై స్పందించిన ఈసీ, లో భాగంగా విడుదల చేసిన తుది జాబితాలో చాలా మంది కొత్త ఓటర్లు ఉన్నారని సుప్రీంకోర్టుకు చెప్పింది. ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి నుంచి ఇప్పటి వరకు ఫిర్యాదు, అప్పీల్? రాలేదని కోర్టుకు తెలిపింది. "కోర్టు ఆదేశాలు ఎన్నికల ప్రక్రియకు మరింత పారదర్శకతను కల్పిస్తాయి.

## రైతులు అధైర్యపడొద్దు.. మేము అండగా ఉంటాం: కిషన్ రెడ్డి




- ●అన్నదాతలు అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.
- ●ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏ రోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని కిషన్‌రెడ్డి తెలిపారు.

ఢిల్లీ, అక్టోబర్7: పత్తి రైతుల కు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా

## డిసెంబర్ 2027 నాటికి తుమ్మిడిహట్టి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం

- •తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంపై అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని
- •"ప్రతి పక్షం ప్రగతి సమీక్ష జరుగుతోంది. టన్నెల్ పనుల్లో ఇంజనీర్లు నిర్ణయించిన ప్రమాణాలు తప్పక పాటించాలి"




హైదరాబాద్ : డిసెంబర్ 2027 నాటికి తుమ్మిడిహట్టి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం అని నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ఆ మంత్రి నాపై చేసిన వ్యాఖ్యలకు స్పందించను!: మంత్రి పొన్నం ప్రభాకర్




- ●పొన్నం మాదిరిగా తాను అహంకారంగా మాట్లాడనన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- ●అడ్లూరి వ్యాఖ్యలపై స్పందించబోనన్న పొన్నం ప్రభాకర్
- ●పార్టీ పరంగా మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చిన ఆదేశాలు పాటిస్తానని స్పష్టీకరణ



## 'అలా చేస్తే ఊరుకోం.. స్తంభింపచేస్తాం' రేవంత్ సర్కార్‌కు కవిత హెచ్చరిక

గ్రూప్ - 1 నియామకాల్లో సుప్రీంకోర్టు ఆదేశాలను తెలంగాణ ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేసినా... వారికి ఆ ఉద్యోగాలపై ఎలాంటి హక్కులేదని మిగతా..2లో

## భారత్ కు విద్యుత్ విక్రయిస్తూ భారీగా ఆదాయం ఆర్జిస్తున్న నేపాల్

ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.937 కోట్ల విలువైన విద్యుత్ ఎగుమతి

భారత్, బంగ్లాదేశ్‌కు నేపాల్ నుంచి భారీగా కరెంట్ సరఫరా

వరదలతో ప్రాజెక్టులు దెబ్బతిన్నా ఆగని ఎగుమతులు

ఒకప్పుడు కరెంట్ కోతలు, ఇప్పుడు మిగులు విద్యుత్‌తో విదేశీ మారకం

భారత్‌తో 10 ఏళ్ల పాటు 10,000 మెగావాట్ల విద్యుత్ ఒప్పందం

ఢిల్లి : భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నప్పటికీ, పొరుగు దేశాలకు విద్యుత్ ఎగుమతుల విషయంలో హిమాలయ దేశం నేపాల్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) జూలై మధ్యలో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు భారత్, బంగ్లాదేశ్‌లకు మిగతా..2లో



## దేశంలో అసహనం అత్యున్నతస్థాయికి చేరుకుందన్న కేటీఆర్

ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు అన్న కేటీఆర్

ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదు.. వ్యవస్థపై జరిగిన దాడి అన్న కేటీఆర్

హైదరాబాద్: సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ.ఆర్. గవాయ్‌పై ఓ న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.




## ఈనెల 9న అనకాపల్లి జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన



- ●మాకవరపాలెంకు రోడ్డు మార్గంలో వచ్చేందుకు అనుమతి నిరాకరణ
- ●తమిళనాడులో తొక్కిసలాట ఘటనను ప్రస్తావించిన అధికారులు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ అనకాపల్లి జిల్లా పర్యటనకు సంబంధించి పోలీసులు కీలక సూచనలు చేశారు. ప్రజాభద్రత, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆయన రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు అనుమతి నిరాకరించారు. కేవలం హెలికాప్టర్‌లో మాత్రమే పర్యటనకు రావాలని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, జగన్ ఈ నెల 9వ తేదీన అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెంలో పర్యటించాల్సి ఉంది. ఈ పర్యటన కోసం విశాఖపట్నం మిగతా..2లో

## నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం...

# రామ్మూర్తినాయుడుకు నివాళి

- ▶▶స్వగ్రామం నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు కుటుంబం
- ▶▶నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైనం
- ▶▶నటుడు నారా రోహిత్ చేతుల మీదుగా జరిగిన కార్యక్రమాలు
- ▶▶స్మృతివనం వద్ద రామ్మూర్తినాయుడుకు నివాళం అర్పించిన కుటుంబ సభ్యులు
- ▶▶ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న మంత్రి నారా లోకేశ్






అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం నారావారిపల్లెను సందర్శించారు. కుటుంబపరమైన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు గ్రామానికి విచ్చేశారు. చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. నారావారిపల్లెలోని వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో

## పేద విద్యార్థికి వైద్య విద్య.. ఇదే కూటమి సర్కార్ లక్ష్యం: మంత్రి సత్యకుమార్




- ●గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.
- ●పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు.
- ●గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు.

## మొదటి పేజి తరువాయి

## దేశంలో అసహనం అత్యున్నతస్థాయికి చేరుకుందన్న కేటీఆర్

ఇలాంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు అని అన్నారు. సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి, అసహనం పెరిగిందనడానికి సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. న్యాయవ్యవస్థ గౌరవంపై జరిగిన ఈ సిగ్గుచేటైన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, ఇది వ్యవస్థపై జరిగిన దాడి అని వ్యాఖ్యానించారు. విశ్వాసం వంటి సున్నితమైన అంశాలపై ఎలాంటి విభేదాలు ఉన్నా కూడా హింసను సమర్థించకూడదని అన్నారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు కలిగిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. నిన్న సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది చెప్పుతో దాడికి యత్నించడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది.

## ఈనెల 9న అనకాపల్లి జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన

విమానాశ్రయం నుంచి మాకవరపాలెం వరకు సుమారు 63 కిలోమీటర్ల మేర రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు వైసీపీ నేతలు పోలీసుల అనుమతి కోరారు. అయితే ఈ దరఖాస్తును జిల్లా పోలీసులు తిరస్కరించారు. ఈ విషయంపై అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ మీడియాకు వివరణ ఇచ్చారు. జగన్ రోడ్డు ప్రయాణ మార్గంలోని ప్రధాన కూడళ్ల వద్ద భారీగా జనసమీకరణ చేసి, ప్రదర్శనలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని ఆయన తెలిపారు. ఇటీవల తమిళనాడులో నటుడు విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగిందని, అలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసే బాధ్యత తమపై ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కారణాల వల్లే రోడ్డు మార్గంలో ప్రయాణానికి అనుమతి ఇవ్వలేదని, అందుకు ప్రత్యామ్నాయంగా హెలికాప్టర్‌లో మాకవరపాలెం చేరుకోవాలని సూచించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు జగన్ హెలికాప్టర్ పర్యటనకు అవసరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తుహిన్ కుమార్ స్పష్టం చేశారు.

## ఆన్‌లైన్‌లో తన డీప్‌ఫేక్ వీడియోలు ఉన్నాయని చెప్పిన నిర్మలా సీతారామన్

టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు. ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం ', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.%ఎట%' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

## ఆ మంత్రి నాపై చేసిన వ్యాఖ్యలకు స్పందించను!: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనను అహంకారిగా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తనతో మాట్లాడారని, ఆయనతో జరిగిన సంభాషణే ఫైనల్ అని పొన్నం తెలిపారు. రహ్మత్ నగర్ సమావేశంలో చోటుచేసుకున్న విషయాలను పీసీసీ అధ్యక్షుడికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై తాను స్పందించబోనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ పరంగా మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటిస్తానని ఆయన అన్నారు. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల గురించి ప్రశ్నించగా అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. పొన్నం మాదిరిగా అహంకారపూరితంగా మాట్లాడటం తనకు రాదని ఆయన అన్నారు. పొన్నం తన వైఖరిని మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలోనే పార్టీ పెద్దలను కలుస్తానని కూడా ఆయన తెలిపారు. పొన్నంపై అడ్లూరి లక్ష్మణ్ బహిరంగంగా విమర్శలు చేయడంతో పీసీసీ చీఫ్ స్పందించారు. అడ్లూరి లక్ష్మణ్‌కు ఫోన్ చేసి ఇరువురు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ పరిణామాల నేపథ్యంలో అడ్లూరి లక్ష్మణ్ తనపై చేసిన వ్యాఖ్యల మీద స్పందించేందుకు పొన్నం ప్రభాకర్ నిరాకరించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అధికారి సమావేశం

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో, ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ, మజ్లిస్ సహా పలు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. రానున్న ఉప ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలతో నిర్వహించనున్నట్లు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంస్కరణలు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అలాగే దేశవ్యాప్తంగా జరగనున్న 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల్లో అమల్లోకి వస్తాయని ఆయన తెలిపారు. అన్ని పార్టీలు సహకరించాలని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

## నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం... రామ్మూర్తినాయుడుకు నివాళి

రామ్మూర్తినాయుడు తనయుడు, నటుడు నారా రోహిత్ సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులందరూ కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్మృతులను గుర్తుచేసుకుని పుష్పాంజలి అర్పించారు. ఈ కుటుంబ కార్యక్రమానికి సంబంధించిన పలు ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి, నారా రోహిత్‌తో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆ వివరాలు సమర్పించండి' బిహార్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

ముసాయిదాలో 65 లక్షల ఓట్లను తొలగించినట్లుగా కనిపిస్తోంది. ఎవరు చనిపోయినా, వలస వెళ్లినా తొలగించండి. దానికి ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఎవరినైనా ఓటరు?గా తొలగిస్తుంటే అందుకు సంబంధించిన రూల్?? 21 ప్రకారం అనుసరించండి. ఎవరినైనా తొలగిస్తే వారి వివరాలను ఎన్నికల కార్యాలయాల్లో పెట్టాలని కూడా చెప్పాం. తాజాగా విడుదల చేసిన తుది జాబితాతో ముసాయిదాను పోల్చి చూస్తే ఓటర్ల సంఖ్యలో తేడాలు ఉన్నాయి. ఈ గందరగోళాన్ని నివారించడానికి ఈ వివరాలను బహిర్గతం చేయండి."

సుప్రీం కోర్టు

3.66 లక్షల మంది పేర్లను తొలగించామన్న ఈసీ

అంతకుముందు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్? 3.66 లక్షల మంది పేర్లను తొలగించామని తెలిపారు. భారతీయులు కానివారు, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయినవారు, ఓటరుగా ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేరు నమోదు చేసుకున్నవారి పేర్లనే తొలగించామని చెప్పారు. "ఆగస్టులో ముసాయిదా ప్రచురణకు ముందే బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించాం. నెల రోజుల పాటు సాగిన ఫిర్యాదులు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియతో మరో 3.66 లక్షల మంది పేర్లను తొలగించాం. తమ పేరును తప్పుగా తొలగించినట్లు ఎవరైనా భావిస్తే సంబంధిత జిల్లా ఎన్నికల కార్యాలయాల్లో దరఖాస్తు సమర్పించుకోవచ్చు" అని జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు.

### 'అలా చేస్తే ఊరుకోం.. స్తంభింపచేస్తాం': రేవంత్ సర్కార్‌కు కవిత హెచ్చరిక

సర్వోన్నత న్యాయస్థానం ప్రకటించింది అంటే ఈ మొత్తం ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసిందో స్పష్టమవుతోంది. దీనినే సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల వివాదం న్యాయ స్థానాల్లో తేలేవరకు అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను తొందరపడి డిస్పోజ్ చేయొద్దని అన్నారు.

కొత్త సంస్కరణలతో ఎన్నికలు..! జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాజకీయ పార్టీలతో సీఈవో సుదర్శన్‌రెడ్డి భేటీ

గ్రూప్ -1 నోటిఫికేషన్ నుంచి ఫలితాల ప్రకటన వరకు తెలంగాణ ప్రభుత్వం అనేక తప్పులు చేసింది.. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను తుంగలో తొక్కింది.. న్యాయస్థానాలు తుది తీర్పు ఇచ్చేలోపు ప్రభుత్వం అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను డిస్పోజ్ చేస్తే నిరుద్యోగులతో కలిసి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను స్తంభింపజేస్తామని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.

## భారత్ కు విద్యుత్ విక్రయిస్తూ భారీగా ఆదాయం ఆర్జిస్తున్న నేపాల్

### మొదటి పేజి తరువాయి

కరెంట్ విక్రయించి ఏకంగా 15 బిలియన్ల నేపాలీ రూపాయలు (భారత కరెన్సీలో సుమారు రూ.937 కోట్లు) ఆర్జించింది. నేపాల్ ఇంధన శాఖ మంత్రి కుల్ మాన్ ఘిసింగ్ కార్యాలయం ఈ వివరాలను అధికారికంగా వెల్లడించింది. ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న జలవిద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు లోడ్ డిస్పాచ్ సెంటర్‌ను సందర్శించిన అనంతరం ఈ ప్రకటన విడుదల చేశారు. సుమారు 1000 మెగావాట్ల విద్యుత్‌ను పొరుగు దేశాలకు విక్రయించడం ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు తెలిపారు. దేశీయ అవసరాలు తీరిన తర్వాత మిగులు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (%×జు౩%) ద్వారా భారత్‌కు నేపాల్ విక్రయిస్తోంది. అంతేకాకుండా, హర్యానా, బీహార్ రాష్ట్రాలతో నేరుగా ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది. మరోవైపు, భారత ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ఉపయోగించుకుని బంగ్లాదేశ్‌కు కూడా రోజుకు 40



మెగావాట్ల విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది.

### ఎగుమతులపై వరదల ప్రభావం లేదు

ఇటీవల సంభవించిన వరదల కారణంగా 32 జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, అయినప్పటికీ విద్యుత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం పడలేదని నేపాల్ విద్యుత్ అథారిటీ ప్రతినిధి రాజన్ ధాకల్ స్పష్టం చేశారు. "వరదల వల్ల దెబ్బతిన్న ప్రాజెక్టుల ఉత్పత్తి సామర్థ్యం తక్కువే. దానికి తోడు పండుగల సీజన్ కావడంతో దేశంలో విద్యుత్ వాడకం కూడా తగ్గింది. దీంతో ఎగుమతులకు ఎలాంటి ఆటంకం కలగలేదు" అని ఆయన వివరించారు. ఒకప్పుడు తీవ్రమైన విద్యుత్ కోతలతో సతమతమైన నేపాల్, 2021 నుంచి మిగులు విద్యుత్‌ను భారత్‌కు ఎగుమతి చేస్తూ కీలక ఆదాయ వనరుగా మార్చుకుంది. ప్రస్తుతం దేశంలో దాదాపు 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. 2035 నాటికి 28,500 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, అందులో 15,000 మెగావాట్లను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా, రాబోయే పదేళ్లలో 10,000 మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు భారత్ ఇప్పటికే నేపాల్‌తో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకుంది.

## రైతులు అధైర్యపడొద్దు.. మేము అండగా ఉంటాం: కిషన్ రెడ్డి

### మొదటి పేజి తరువాయి



కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు కిషన్‌రెడ్డి.

### పత్తిలో తేమ 12 శాతం మించొద్దు..

పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఇవాళ(మంగళవారం) కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి.

### మౌలిక వసతులు పెంచాలి..

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశం చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ప్లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.

### ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి..

రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ప్లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## పేద విద్యార్థికి వైద్య విద్య.. ఇదే కూటమి సర్కార్ లక్ష్యం: మంత్రి సత్యకుమార్

### మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం, అక్టోబర్ 7: గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. 'జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్




కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## డిసెంబర్ 2027 నాటికి తుమ్మిడిహట్టి, ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టులు పూర్తి చేయడమే లక్ష్యం

### మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంపై అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. మంగళవారం ఆయన అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్న తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్, కాళేశ్వరం పథకం కింద ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీలు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాలో ఉన్నాయని చెప్పారు.



కొత్త సంస్కరణలతో ఎన్నికలు..! జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాజకీయ పార్టీలతో సీఈవో సుదర్శన్‌రెడ్డి భేటీ

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై ఇంజనీరింగ్ బృందాలు రెండు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నాయని వెల్లడించారు. ఒక మార్గంలో మైలారం నుంచి 71.5 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 14 కిలోమీటర్ల టన్నెల్ ద్వారా సుందిళ్లకు నీరు తీసుకెళ్తుందని, మరొక మార్గంలో ఎల్లంపల్లి ద్వారా పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు మార్గాలపై ఖర్చు, భౌగోళిక అనుకూలత, సాంకేతిక సామర్థ్యాల పరంగా నివేదికను అక్టోబర్ 22 లోపు సమర్పించాలని ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. "ప్రతి పక్షం ప్రగతి సమీక్ష జరుగుతోంది. టన్నెల్ పనుల్లో ఇంజనీర్లు నిర్ణయించిన ప్రమాణాలు తప్పక పాటించాలి" అని ఆయన పేర్కొన్నారు.

'అలా చేస్తే ఊరుకోం.. స్తంభింపచేస్తాం': రేవంత్ సర్కార్‌కు కవిత హెచ్చరిక

మాన్సూన్ తర్వాత పనులు వేగవంతం చేస్తామని, ఎన్‌జీఆర్ఐ ద్వారా హెలికాప్టర్ ఆధారిత మాగ్నటిక్ సర్వే నిర్వహించేందుకు డీజీసీఏ అనుమతులు త్వరలో వస్తాయని అన్నారు. కాళేశ్వరం పథకం కింద ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీల పునరుద్ధరణ పనులు ఎన్‌డీఎస్ఏ నివేదిక ప్రకారం జరుగుతున్నాయని ఉత్తమ్ తెలిపారు.

## ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట

జాతీయ భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నట్లు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. వికసిత్ భారత్? లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన మూడు ప్రధాన లక్ష్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. మంగళవారం దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్?నాథ్? సింగ్? మాట్లాడుతూ కీలకమైన రక్షణ సామర్థ్యాల్లో స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. యుద్ధరంగంలో మారుతున్న పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి అవగాహనతో ఉందన్నారు. 'భారత్ ఇప్పటికే ఆధునిక సాంకేతిక రంగాలలో ముందంజలో ఉంది. కానీ దేశాన్ని అగ్రగామిగా మార్చడానికి కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో మరింత అభివృద్ధి సాధించాలి. 2047 నాటికి వికసిత్ భారత్? మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నప్పుడు మూడు ప్రధాన అంశాలను గుర్తుంచుకోవాలి. మొదటిగా కీలక రక్షణ సామర్థ్యాలలో ఉన్నత స్థాయి స్వావలంబన సాధించాలి. రెండవది, రక్షణ రంగంలో ప్రపంచ ఎగుమతిదారుగా మారాలి. మూడవది, ఆధునిక సాంకేతిక రంగాలలో భారత్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు, కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో పురోగతి సాధించాలి. ఈ మూడు లక్ష్యాలను చేరుకోగలిగితే, భారత్‌ను 2047 నాటికి వికసిత దేశంగా మాత్రమే కాకుండా, రక్షణ ఆవిష్కరణలో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చవచ్చు' అని రాజ్?నాథ్ సింగ్ అన్నారు.



### సాంకేతిక ఆధారంగానే ఆధునిక యుద్ధాలు : రాజ్?నాథ్ సింగ్

ఆధునిక యుద్ధాలు సాంకేతికత ఆధారంగా మారిపోయాయని మంత్రి రాజ్?నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ మార్పును స్పష్టంగా చూశామని చెప్పారు. డ్రోన్లు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు, వైమానిక రక్షణ వ్యవస్థలు వంటి నాన్-కాంటాక్ట్ వార్‌ఫేర్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఫలితంగా సవాళ్లు, బాధ్యతలు రెండు కూడా పెరిగాయని చెప్పారు. మనం ప్రస్తుత అత్యాధునిక సాంకేతికతలు ఏఐ, క్వాంటం టెక్నాలజీ వంటి వాటిని నేర్చుకోవాలని చెప్పారు. వాటినే కాకుండా ప్రపంచంలో ఇంకా ఆవిష్కరించని భవిష్యత్ సాంకేతికతలపైనా కూడా దృష్టి పెట్టాలని రాజనాథ్ సింగ్ పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు రాజ్?నాథ్ సింగ్ పేర్కొన్నారు. '2021-22లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు దాదాపు రూ.74వేల కోట్లు ఉండేవి. కానీ 2024-25లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు రూ.1.20లక్షల కోట్లకు చేరాయి. ఈ మార్పు కేవలం డేటా మాత్రమే కాదు ప్రభుత్వ ఆలోచన విధానం కూడా. ఏటా రక్షణ శాఖ చేసే ఆయుధ కొనుగోళ్లలో 25శాతం సూక్ష్మ, చిన్న సంస్థల నుంచి సేకరించాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం 350కిపైగా రక్షణ పరికరాలను సూక్ష్మ, చిన్న సంస్థల నుంచే కొనుగోలు చేస్తున్నాం. విధానపరమైన సంస్కరణల ద్వారా రక్షణ శాఖ ఆయుధ సరఫరా చైన్‌లో అన్నిసంస్థలను భాగస్వాములను చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అని రాజ్?నాథ్ సింగ్ వివరించారు.

# స్మశాన వాటికల పనులు త్వరగా పూర్తి చేయాలి

## ముద్దం నరసింహా యాదవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో స్మశాన వాటికల అభివృద్ధి పనులను స్థానిక కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పర్యవేక్షించారు. హిందువులు క్రైస్తవుల స్మశాన వాటికల అభివృద్ధి పనులు చేపట్టగా పనుల విషయమై ఆయన ఆరా తీశారు. త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఈఈ గోవర్ధన్ గౌడ్, డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ ఆశ ,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, మేనేజర్ శివ జ్యోతి, సూపర్వైజర్ గణేష్, మైపాల్ రెడ్డి, సుధాకర్, డాక్టర్ సుధాకర్, జీవరత్నం, కవిత,జాన్,విక్టర్ కరుణాకర్,అనిల్ కుమార్, నరసింహా,పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ లో డ్రైనేజీ స్ట్రీట్ లైట్ సమస్యలకు పరిష్కారం : బీజేపీ తిరుపతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** హనుమాన్ నగర్ లో కొత్త డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు బీజేపీ నేత తిరుపతి స్పష్టం చేశారు. ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హనుమాన్ నగర్ స్థానికుల సమస్యలు పరిష్కారం చేయాలని స్థానిక ఎంపి ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జిహెచ్ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. హనుమన్ నగర్ కాలనీ లో అధికారులతో కలిసి పర్యటించి, తక్షణమే ప్రపోజల్స్ పంపిస్తే నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తాని హామీ ఇచ్చారు. హరిజన బస్తీ,వడ్డెర బస్తీలో నూతన డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరితో కలిసి పర్యటించి ప్రపోజల్స్ ఎస్టిమేషన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాజుముదిరాజ్, ఎగుర్ల మల్లేశ్, ఖదీర్, నర్సింహా, రాజు, శ్రీధర్, శిరీష్,ఐలేష్, బాలరాజు రమేష్ గౌడ్,శంకర్, రవి,కనుకయ్య, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ పట్టా



**అక్షరవిజేత బయ్యారం :** బయ్యారం గ్రామానికి చెందిన బానోత్ రమేష్ అన్నామలై యూనివర్సిటీ,ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం చిదంబరం తమిళనాడు నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు.ఆయన పరిశోధన శీర్షిక హైదరాబాద్ రాష్ట్ర స్థాయి పురుష అథ్లెట్లలో వెయిట్ ట్రైనింగ్ తీవ్రతలు,ఫ్రీక్వెన్సీల ప్రభావం ఎంపిక చేసిన మోటార్ ఫిట్నెస్ శారీరక శాస్త్రీయ వేరియబుల్స్‌పై అధ్యయనం రాష్ట్ర స్థాయి అథ్లెట్లపై వెయిట్ ట్రైనింగ్ ప్రభావాన్ని విశ్లేషించిన ఈ పరిశోధన విశేష ప్రశంసలు అందుకుంది.పరిశోధనలో ఏ అంబానందన్ అసిస్టెంట్ ప్రొఫెసర్,అన్నామలై యూనివర్సిటీ గైడ్‌గా మార్గదర్శకత్వం వహించారు.ప్రొఫెసర్ కె శివకుమార్ విభాగాధిపతి,ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రోత్సాహం అందించారు.తమిళనాడు స్పోర్ట్స్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఎస్ మనికండన్ బాహ్య పరీక్షకుడిగా విలువైన సూచనలు అందించారు.అలాగే,ప్రొఫెసర్ డా.వైజ్‌బ్లెస్డ్ సింగ్ ప్రోత్సాహం,మార్గదర్శకత అందించారు.ప్రస్తుతం రమేష్ గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.రమేష్ తన విజయానికి కుటుంబ సభ్యులు,స్నేహితుల నిరంతర మద్దతు,ఆశీస్సులే కారణమని పేర్కొన్నారు.ఈ విజయంతో బయ్యారం గ్రామం గర్వపడుతోందని గ్రామ పెద్దలు,బంధువులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# బిమాజీ మంత్రి తన్నీరు హరిశ్ రావు ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లను కలిసిన తిగుల్ బిఆర్ఎస్ నాయకులు





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగెల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో మంగళవారం రోజు హైదరాబాద్ లోని మాజీ మంత్రి తన్నీరు హరిశ్ రావు ను బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తిగుల్ గ్రామానికి జడ్పీటీసీ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి పాక్స్ డైరెక్టర్ కాముల్ల భూమయ్య మాజీ సర్పంచ్ ఎల్లయ్య మాజీ ఉప సర్పంచ్ లు ఐలయ్య శ్రీకాంత్ కిష్టయ్య మాజీ ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి మాజీ వార్డు సభ్యులు ఎల్లారెడ్డి బిఆర్ ఎస్ నాయకులు కప్పర రాంప్రసాద్ రావు శ్రీరాం రెడ్డి,అశోక్,కరుణాకర్ రెడ్డి, మల్లేశం,అయ్యాలం, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడీ మానుషం



**అక్షరవిజేత మహబూబాబాద్ :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గావాయి మీద సుప్రీం కోర్టు ఆవరణలో బూటుతో దాడి చేయడం అమానుష చర్య.ఈ ఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన ఘటన కాదు ఇది రాజ్యాంగం మీద న్యాయ వ్యవస్థ మీద ప్రజాస్వామ్యం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం.భారతదేశానికి దిశా దశ న్యాయవ్యవస్థ అందించే చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగిందని సామాన్య మధ్యతరగతి వర్గాల కు పీడిత శ్రామిక వర్గాలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది బేషరతుగ అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టు నుండి బహిష్కరించాలి.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో హక్కులను సక్రమంగా అమలు చేయక రాజ్యాంగం కాలరాస్తూ సనాతన ధర్మాన్ని ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలను కాలరాయడం శోచనీయం ప్రజాస్వామ్యము రక్షించుకొనుటకు రాజ్యాంగంలో హక్కులు చట్టములను అమలు కోసం పోరాటం చేయాలని ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.

# Special ప్యాకేజ్ ఏ జూబ్లీ హిల్స్

## ఓటు చోర్ వర్సెస్ బాకీ కార్డు

## తెలంగాణలో రాజకీయ పోరు ఎవరి పైచేయి?

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికల పోరు తారాస్థాయికి చేరింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు త్రిముఖ పోటీ తప్పదని రాజకీయ సమీకరణాలు చూస్తే తెలుస్తోంది. కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ ఉండగా అభ్యర్థులు ఎవరనేది తెలియాల్సి ఉంది. టిఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానం కోసం మాగంటి సునీతను బరిలోకి దింపి మరోసారి గెలుపు ను సొంతం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తుంది. ఇక కాంగ్రెస్ బిజెపిలో మాత్రం అభ్యర్థుల ఎంపికలు తలా మునకలై సిగపట్లు పడుతున్నారు. ఢిల్లీలో ఆ పార్టీల నేతలు అభ్యర్థుల ఎంపిక విషయంలో మంతనాలు చేస్తున్నారు. అభ్యర్థుల పేర్లు పక్కన పెడితే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ ల మధ్య తీవ్ర మాటలు యుద్ధం కొనసాగుతోంది. ఆ మాటలు కాస్త చేతుల్లోకి మారినట్లుగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ కాంగ్రెస్ పైన పోరాటం చేస్తే, కాంగ్రెస్ బిజెపి పైన పోరాటం చేస్తుంది. ఇది ఇలా ఉంటే బిజెపి పోరాటం ఎక్కడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదంటూ బీఆర్ఎస్ నేతలు బాకీ కార్డు అనే అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమేరకు బాకీ ఉందో ఆ అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి డోర్ టు డోర్ ప్రచారం చేయాలని దూసుకుపోతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే వారి అస్త్రముగా ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మాజీ మంత్రి హరీష్ రావు పలు జిల్లాలలో పర్యటిస్తూ బాకీ కార్డు ప్రస్తావిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర మంత్రులను ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో జరిగిన సమావేశం, రంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో సమావేశం, సంగారెడ్డి, జహీరాబాద్ లో జరిగిన సమావేశంలో ఆయన ప్రస్తావించిన ప్రధాన అంశం బాకీ కార్డు, అంటే ఉప ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల ప్రధాన అజెండా బాకీ కార్డుగా బీఆర్ఎస్ ముందు ఉంది. ఇది అంశాన్ని ప్రజలకు తీసుకెళ్లి ఎన్నికల్లో బీ ఆర్ఎస్ పార్టీ సత్తా చాటి గెలుపొందాలని ఉవిల్లూరుతోంది.

**ఓటు చోరీపై కాంగ్రెస్ పోరాటం**

దేశవ్యాప్తంగా బిజెపి పై పోరాటం చేసేందుకు కేంద్ర కాంగ్రెస్ నాయకులు నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ఓటు చోరీ కార్యక్రమం ప్రధాన అంశంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచాలని నిర్ణయించారు. ఒకవైపు బెంగాల్ లో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలోనే కాంగ్రెస్ ఎంపీ యువనేత రాహుల్ గాంధీ ఈ అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చి దేశవ్యాప్తంగా సంచలనం కు తెర లేపారు. అది అంశాన్ని తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు స్థానిక సంస్థల్లో కూడా ప్రస్తావించాలని కాంగ్రెస్ నాయకులు నిర్ణయించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా ఈ అస్త్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసి ప్రజల ఓట్లను కొల్లగొట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అభ్యర్థి ఎంపిక పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు చోరీపై రంగం సిద్ధం చేసి ప్రజలకు వెళ్లేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. బెంగాల్లో జరిగిన ఓటు చూరి కార్యక్రమానికి, జరిగే ఉప ఎన్నికకు పొంతన లేకపోయినప్పటికీ బీజేపీ పార్టీ చేసిన మోసాన్ని ఎండగట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ కార్యక్రమానికి తరలిపోయింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నలుగురు పేర్లను ప్రస్తావించినప్పటికీ మరో రెండు రోజుల గడువులో ఒకరిని ఫైనల్ చేసే అవకాశం కనిపిస్తుంది. ఆ పేరు వెలువడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఎన్నికలకు వెళతారా? లేక ఒంటరిగా ఎన్నికల బరిలో నిలుస్తారా అన్నది తేలనుంది. ముఖ్యంగా స్థానిక అభ్యర్థిని బరిలోకి దింపుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో హామీ ఇచ్చారు ఆ మాటకు కట్టుబడి ఉంటారా లేదా అన్నది అభ్యర్థి పేరు వెల్లడైతే తెలియనిది. స్థానిక అభ్యర్థి బరిలోకి దింపితే కాంగ్రెస్ గెలుపు సులువు, ఇతరులకు సీట్ దక్కితే మాత్రం అంత ఈజీ కాదు అని స్థానిక ప్రజలు చెబుతున్నారు.

**ఎవరు టిక్కెట్ కు ఎవరు అర్హులు?**

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో మహిళను బరిలోకి దింపగా, కాంగ్రెస్ పార్టీ సైతం మహిళను బరిలోకి దింపుతుందా లేదా అన్నది చర్చ సాగుతోంది. సాటి మహిళను ఎదుర్కొనేందుకు మరో మహిళను బరిలోకి దింపితే పోరు రసవత్తరంగా ఉంటుందని మరికొద్ది మంది చెప్తున్నారు. కానీ గడిచిన కొద్ది ఏళ్లుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలైన నవీన్ యాదవ్ మాత్రం ఈసారి టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుస్తానన్న ధీమా తనకు కనిపిస్తోంది. అదే ధీమాతో గడిచిన కొద్ది రోజులుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు మరింత దగ్గరయ్యారు. మాజీ ఎంపీ అంజలి కుమార్ సైతం చాప కింద నీరుల జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో తన ప్రచారం కొనసాగిస్తున్నారు. టికెట్టు తనకి ఇవ్వాలని నేతలపై ఒత్తిడి కూడా పెంచారు. కానీ తనకి అంత ఈజీగా టికెట్ వస్తుందా అన్నది మాత్రం తెలియదు. మరోవైపు జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు సైతం తెరమిదికి వచ్చింది. గతంలో తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారు? కానీ తనకు ఎమ్మెల్సీ దక్కలేదు. ఈ కారణంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తనకు న్యాయం చేస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ స్థానికేతరుడు కావడంతో ఆ టికెట్ ఆయనకు లభిస్తుందన్నది అనుమానంగా ఉంది. అంతేకాకుండా తన సతీమణి కార్పొరేటర్ గా సేవలందిస్తోంది. ఈ కారణంగా ఆయనకు టికెట్ వస్తుందన్న గ్యారెంటీ లేదు. అంజనీ కుమార్ యాదవ్ సైతం టికెట్ ఆశిస్తున్నారు. తాను కూడా స్థానికేతరుడే, కానీ ఆయనకు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు ఆయువు పట్టులా ఉన్నట్లు సమాచారం. ఇదే ఆయన ఆయుధంగా ప్రజల్లోకి వెళ్లి గెలుస్తానదిమాను వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా కేబుల్ నెట్వర్క్ సర్వీసులతో పాటు మొబైల్ రీఛార్జ్ లు కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టికెట్ ఆయనకు లభిస్తే ప్రజలు ఆయనను గెలిపిస్తారు అన్న ధీమాలో ఉన్నారు. ఇక మహిళ విషయానికి వస్తే, విజయలక్ష్మి మాజీ మంత్రి కోడలిగా పేరు ఉంది. గత కొద్దిరోజులుగా ఆమె ప్రజలఉప్పు ఎన్నికలు రాగానే తన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రాగానే తన ఫ్లెక్సీలు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున వెలుగు చూశాయి. దీంతో తాను కూడా ఉప ఎన్నికల బరిలో ఉన్నానని కాంగ్రెస్ సాధిస్తానికి చెప్పకనే చెప్పింది. బీఆర్ఎస్ పార్టీ మహిళను బరిలోకి దింపింది కాబట్టే తనకు టికెట్ కేటాయిస్తే పోటీ చేసి గెలుస్తా అన్న ధీమాను వ్యక్తం చేశారు. కానీ అధిష్టానానికి పంపిన నలుగురి పేర్లలో ఆమె పేరు లేకపోవడం ఆమెకు టికెట్ రావడం ఇబ్బందికరంగా మారింది.

**బీజేపీ పోరు ఎవరి పై?**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పోరు ఏంటి అన్న విషయంలో స్పష్టత ఉంది. కానీ బిజెపి ఈ అంశాన్ని తన అస్త్రంగా మార్చుకొని ఎన్నికల పోటీలో నిలుస్తుంది అన్నది తెలియడం లేదు. టికెట్ ఆశిస్తున్న నాయకులు రాష్ట్ర కేంద్ర నాయకులతో ఇప్పటికే సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఉప ఎన్నికల్లో ఏ అంశాన్ని ప్రచారం చేసి ఓట్లు కొల్లగొట్టాలన్న విషయంపై స్పష్టత లేదు. ఈ కారణంగా బిజెపి ఎన్నికల ఎజెండా ఏంటి అన్నది తెలియాల్సి ఉంది. మరోవైపు అసలు అభ్యర్థి ఎంపిక పైన రాష్ట్ర కేంద్ర బిజెపి నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఏకంగా కేంద్రమంత్రికి అత్యంత సన్నిహితునిగా ఉన్న నాయకుడే టికెట్ ఆశించి బంగపడినట్లు తెలుస్తుంది. ఆ తరువాత ఆయనే కేంద్రమంత్రికి ఏకుమేకైనట్లు వివరిస్తున్నారు అన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇక జూబ్లీహిల్స్ టికెట్ ను ఆశిస్తున్న బిజెపి నేతల సంఖ్య మూడుకు పైచిలుకు. ఎవరికి టిక్కెట్టు దక్కుతుందని మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. రామచంద్రారెడ్డి, లంకల దీపక్ రెడ్డి, ఓ మహిళ నేత సైతం టికెట్ను ఆశిస్తున్నారు. రామచంద్రారెడ్డి గతంలో బిజెపి చీఫ్ నిలిచి బంగపడ్డారు. తాజాగా ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు అవకాశం కల్పించాలని నాయకులు పై ఒత్తిడి చేస్తున్నారు. ఇక లంకల దీపక్ రెడ్డి సైతం టికెట్ను ఆశిస్తున్నారు కానీ అధ్యక్ష పదవికి ఇవ్వడం తో అయనకు టిక్కెట్ ఇవ్వడం అంత సులువు కాదు. కానీ స్థానిక మహిళ సైతం టిక్కెట్ ఆశిస్తున్నారు. గతంలో తాను డాక్టర్ గా సేవలు అందించారు. అంటే కాకుండా గతంలో టిక్కెట్ ఆశించారు,కానీ ఆమెకు టిక్కెట్ దక్కలేదు. కానీ ఈ ఉప ఎన్నికల్లో తనకు టిక్కెట్ ఇస్తే తప్పకుండా గెలుస్తామని ధీమా తో ఉన్నారు. ఆకుల విజయ సైతం టికెట్ను ఆశిస్తోంది. కానీ తనకు టికెట్ ఇస్తారా లేదా అన్నది తెలియదు? గతంలో ఆమె మహిళ రాష్ట్ర అధ్యక్షురాలుగా సేవలందించింది. కానీ తాజాగా ఉప ఎన్నికల్లో టికెట్ ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె సంకేతాలు అందజేసింది.ఉప ఎన్నికల్లో ఎవరికి టిక్కెట్ ఇస్తారు? అన్నది తేలితే గెలుపు ఎవరిది అన్నది తేలనుండి..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలి

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసి విజయం సాధించాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఉప ఎన్నిక నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు, ఎర్రగడ్డ డివిజన్ ముఖ్యనాయకులతో మంగళవారం కూకట్పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో పాటించాల్సిన అంశాలపై చర్చించారు. కార్పొరేటర్లు అందరూ తమకు కేటాయించిన కాలనీలలో బూత్ లవారీగా ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, నగరంతో పాటు తెలంగాణలో జరిగిన అభివృద్ధి వివరించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలకు జరిగిన నష్టాన్ని వివరించాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేలా ఓటర్లలో అవగాహన కల్పించాలని కోరారు. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతిఒక్కరు పనిచేయాలని సూచించారు. గల్లీ స్థాయిలో కార్నర్ మీటింగ్ లు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలని తెలిపారు. పాదయాత్రలు చేపట్టి ప్రజల్లో కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒక్కటిగా ఉన్నాయని బీఆర్ ఎస్ పార్టీ మాత్రమే ప్రజలకోసం తెలంగాణ కోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి గూడలో జోరుగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సేవలు మరువలేనివి

## కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ

## స్పీకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటాం

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామల కరుణాకర్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో కామారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ 5 ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని కామారెడ్డి గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డి గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామల కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రెండు గృహాలు సజ్జల లెవెల్ వచ్చాయని, మూడు బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు ఐదు గృహాలకు గాను లక్ష రూపాయల చొప్పున గృహ నిర్మాణ చేసేవారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ద్వారా డబ్బులు లబ్ధిదారుల అకౌంట్ లో జమ అయ్యాయని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి ప్రవీణ్ గౌడ్,బాలకృష్ణ, ఎస్ సునీత, ఏన్ చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ బక్కారెడ్డి,ఆర్ గోవర్ధన్ రెడ్డి, ఆర్ వెంకట్ రెడ్డి,దుర్గయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బురాన్ పల్లి లో జోరుగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సేవలు మరువలేనివి

## కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ

## బురాన్ పల్లి గ్రామానికి 10 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## స్పీకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటాం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మనోహర్ గౌడ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో బురాన్ పల్లి గ్రామ పంచాయతీకి 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని బురాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్ అన్నారు.మంగళవారం బురాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మనోహర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, బురాన్ పల్లి గ్రామానికి మొత్తం 10 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, అందులో బురాన్ పల్లి గ్రామానికి ఆరు ఇందిరమ్మండ్లు, బురాన్ పల్లి తండాకు 4 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించామని అన్నారు. సామ ఇంద్రమ్మ భర్త బంధయ్య, కొనింటి అనసూజ భర్త సాయన్న, పెద్దింటి సునీత భర్త జంగయ్య, కొనింటి రాములమ్మ భర్త నరసయ్య ఇండ్ల నిర్మాణ పనులు స్లాబ్ లెవల్ వరకు వచ్చాయని అన్నారు. త్వరలో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం త్వరలో చేస్తామని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సేవలు మరువలేనివని, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండలం అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ అని కొనియాడారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు వెనువెంటనే వారి అకౌంట్లో రూపాయలు జమ అవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రామంలో శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారం మరువలేనిదని అన్నారు.

# ఓట్ చోరీతో ప్రమాదంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ





## సిగ్నేచర్ క్యాంపెయిన్ లో ఏఐసిసి ఇంఛార్జ్ సెక్రటరీ విశ్వనాథన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనీల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారతదేశంలో జ్యుడీషరీ ఎలక్షన్ వంటి అన్ని వ్యవస్థలు డేంజర్ జోన్ లో ఉన్నాయని ఏఐసిసి ఇన్చార్జ్ విశ్వనాథం స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గ రసూల్పుర చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ఓటు చోరీ సిగ్నేచర్ క్యాంపగిన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బిజెపి ఎలక్షన్ కమిషన్ తో కలిసి ఓట్ చోరీ కార్యక్రమానికి చేపట్టి అధికారం చేజిక్కించుకుందని ధ్వజమెత్తారు. ప్రధాన మంత్రి మోడీ,కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ముక్తు కాంగ్రెస్ పేరుతో చేస్తున్న కార్యక్రమం వెనుక ఓటు చోరీ కీలక పాత్ర అని ఆయన వెల్లడించారు.రాహుల్ గాంధీ ఈ ఓటు చోరీ కార్యక్రమాన్ని బహిర్గతం చేసి అసలు నిజాలను వెలుగులోకి తీసుకొచ్చారని స్పష్టం చేశారు. కర్ణాటకలో లక్ష ఓట్లు, బీహార్లో 65 లక్షల ఓట్లు,మహారాష్ట్రలో కోటి ఓట్లను తొలగించినట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఓటు చోరీ కార్యక్రమం పై దేశవ్యాప్తంగా ఐదు కోట్ల పైచిలుకు సంతకాలు సేకరించి రాష్ట్రపతి ముర్ముకు అందజేసి ఎలక్షన్ కమిషన్,సభ్యులను తొలగించే విధంగా పోరాటం చేస్తామన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి అత్యధికంగా సిగ్నేచర్ సేకరించే విధంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్,రాజ్యసభ సభ్యుడు అనిల్ తో కలిసి ఓటు చోరీ పై సిగ్నేచర్ క్యాంపగిన్ ఆయన ప్రారంభించారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు చైర్మన్లు, నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ 5వ రాష్ట్ర మహాసలను విజయ వంతం చేయండి

### మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ చెయ్యాలి.

### సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మున్సిపల్ కార్మికుల 5వ రాష్ట్ర మహా సభల సందర్భంగా ఇబ్రహీంపట్నంలో గోడ పత్రిక మంగళవారం రిలీజ్ చేయండి జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26వేలు రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని వారంతా సెలవులు ఇవ్వాలి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ముందు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలో వచ్చి 22 నెలలు గడుసున్నప్పటికీ కార్మికులకు కనీస వేతన సవరణ చేయడం లేదు, పక్కన ఉన్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24 వేల రూపాయలు వేతనం ఇస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ధనిక రాష్ట్రం అని అంటున్నారు కానీ కార్మికులకు మాత్రం వేతనం పెంచడం లేదు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు తుర్కయంజాల్ లో అక్టోబర్ 14,15 తేదీలలో నిర్వహిస్తున్నాము. ఈ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు, ఈ రాష్ట్ర మహాసభల లోపు మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకపోతే రాష్ట్ర మహాసభల తర్వాత కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తాము ప్రభుత్వాన్ని పైన ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచకపోతే వచ్చే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రభుత్వాన్ని కూల్చుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ యూనియన్ కోశాధికారి కొండ్రు రాజు, ఉపాధ్యక్షులు బండారి యాదయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమండ్ల యాదయ్య, డొంకి శంకర్, సిహెచ్ భాస్కర్, అండాలు, సంతోష, రమాదేవి, జంగమ్మ, మైసమ్మ,బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం అందించటమే పోషణ అభియాన్ లక్ష్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ అభియాన్ లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు.. పోషణ పక్వాడ లో భాగంగా మంగళవారం పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ సెక్టార్ లోనీ గొట్టిముక్కుల అంగన్వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులు ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అంగన్వాడి కేంద్రంలో అందించేటటువంటి పాలు గుడ్లు ఆకుకూరలతో కూడినటువంటి భోజనం గర్భిణీలో బాలింతలకు మంచి పోషిక విలువలతో కూడిన ఆహారం లభిస్తుందని అన్నారు.. తల్లి బిడ్డకు జన్మ ఇచ్చిన గంటలోపు ముర్ర పాలూ తప్పనిసరిగా అందించాలని అందులో పోషక విలువలు అధికంగా ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సావిత్రిటీచర్స్ బి సావిత్రి, టి సుశీలా ,ఆయాలు లక్ష్మి, సాయమ్మ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు..

## తుమ్మల కి హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు

### 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని 46వ డివిజన్లో సుమారు 1 కోటి 64.75 లక్షల రూపాయల వ్యయంతో సీసీ డ్రెయిన్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ధన్య వాదములు. తుమ్మల నాగేశ్వరరావు గెలిచిన మొదటి వారంలోనే మీ యొక్క డివిజన్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల యొక్క వివరాలు తెలియజేయండి అని చెప్పటం. వెంటనే జరగాల్సిన పనుల గురించి వారికి వివరంగా చెప్పడం జరిగింది. ఆ రోజు నుంచి మొదలు ఈ 22 నెలల కాలంలో మా యొక్క 46 డివిజన్ కు ఆరు కోట్ల రూపాయల పై చిలుకు నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల డివిజన్ ప్రజలు వారు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పది సంవత్సరాలు పాలించిన పార్టీలు పట్టుమని పది పైసలు కూడా ఖర్చు చేయని సమయంలో మంత్రి మా డివిజన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నందుకు డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ 20 నెలల కాలంలో ప్రతి ఐదు నెలలకు ఒకసారి డివిజన్ ను సందర్శించి నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన మంత్రి కి ధన్యవాదాలు ఈ యొక్క కార్యక్రమానికి తుమ్మల వస్తున్నారంటే వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడానికి విచ్చేసిన డివిజన్ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.రాబోయే రోజుల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో డివిజన్ ప్రజల అండదండలతో ప్రేమాభిమానాలతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి మీ రుణం తీర్చుకుంటామని 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ అన్నారు.

## విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచే విధంగాఉపాధ్యాయులుకృషి చేయాలి!

### జిల్లా విద్యాధికారి రాధా కిషన్!!




**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండలం లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మరియు అకాడమిక్ మానిటర్ అధికారి సుదర్శన్ మూర్తి , నవీన్ , రాజు సి ఎస్ ఎఫ్ ఫౌండేషన్ సభ్యులు సిరి ఆదిత్య ,మండల విద్యాధికారి బుచ్చానాయక్ తో కలిసి వివిధ పాఠశాలలో పర్యటించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు తెలుసుకున్నారు. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాల దొంతి, హనుమాన్ నగర్ ,చెంది, పిల్లుట్ల, కొంతనపల్లి, దంతానపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల విద్య తెలుసుకొనుటకై విద్యార్థులకు డిక్టేషన్ చెప్పడం మరియు వారి చేత రాయించడం పిల్లలకు చదివించడం గణితంలో చతుర్విధ ప్రక్రియలుపరిశీలించారు.చదువులో వెనుకబడిన విద్యార్థుల పైన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పెంచాలని లేనిపక్షంలో ఉపాధ్యాయుల పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండల విద్యాధికారి బుచ్చ నాయక్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల తర్వాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు.విద్యా ప్రమాణాల అవశ్యకతను జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో ఘనంగా నిర్వహించి న కొమురం భీం 85 వ వర్ధంతి




**అక్షర విజేత వెంకటాపురం(నూగురు) :** వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివాసి పెద్దలు పాయం నాగేశ్వరరావు. పశువుల సూర్యనారాయణ, ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ పూనెం రామచంద్రావు,పర్సిక సతీష్, చింత సోమరాజు,చింత సమ్మయ్య, కుచ్చంటి చిరంజీవి మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి జల్ జంగిల్ జమీన్ నినాద సృష్టికర్త అయిన కొమరం భీం 85వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కొముురం భీం ఆశయాల కోసం, హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన వీరుడు కొమరం భీం ఆయన బాటలో నడవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో గిరిజనేతరుల రిజర్వేషన్ ను రద్దు చేయాలి. 5వ ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇర్ప లక్ష్మి ,సొర్లం నరసమ్మ,అట్టం అంజలి కుమారి, కనితి వెంకటకృష్ణ,కుంజమహేష్,తుర్స కృష్ణ బాబు,తాటి రాంబాబు, ఉండం రామచంద్ర ప్రసాద్, సురిటీ దీపక్, తాటి నాగరాజు,గట్టుపల్లి సంజయ్ ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### మహర్షి వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి, ఆధ్యాత్మిక గురువుగా నిలిచారు. ఆయన రామాయణాన్ని రచించి సత్యం, ధర్మం, న్యాయం, నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటిచెప్పారు. ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ నగరంలో పోలీస్ కమిషనర్ తనిఖీలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గత అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ నగరంలో ప్రధాన రైల్వే స్టేషన్, ఆర్టిసి బస్టాండ్, గాంధీచౌక్, నెహ్రూ పార్క్, శివాజీ నగర్, కంటేశ్వర్, దేవీ రోడ్డు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా బయటి ప్రాంతాలలో నుండి వచ్చి ఇక్కడ రైల్వే స్టేషన్, ఆర్టిసి బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ఉంటూ, ఎలాంటి కారణం లేకుండా బయట తిరుగుతున్న వారిని చెక్ చేసి వారి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారందరికీ కౌన్సిలింగ్ లు నిర్వహించారు. రాత్రి సమయాలలో మళ్లీ తిరిగి నట్లయితే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని సిపి వారికి తెలియజేయడం జరిగింది.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మహార్షి వాల్మీకి జయంతీ వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆదర్శవంతమైన జీవితం గడపడంతో పాటు సమాజ శ్రేయస్సుకు అవసరమైన జీవన సూత్రాలను, రామాయణం ద్వారా బోధించిన మహానీయుడు వాల్మీకి అని అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె.రామచంద్ర రావు అన్నారు. మంగళవారం నిజామాబాద్ కమిషనరేటు కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసార%శీ%గా అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె.రామచంద్ర రావు ఆధ్వర్యంలో శ్రీశ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మహర్షి వాల్మీకి ఫోటోకు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం అదనపు పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీ మద్రామాయణ మహాకావ్య సృష్టికర్త శ్రీ శ్రీ మహర్షి వాల్మీకి అని, ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాడిగా అడవిలో పెరిగి, సప్త ఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహానీయుడు వాల్మీకి అని, మన మందరమూ ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందని, తెలియజేశారు.ఈ జయంతి సందర్భంగా ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్ అహ్మద్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ లు శ్రీనివాస్, తిరుపతి , సర్కిల్ ఇన్స్పెక్టర్స్ ఎస్. వీరయ్య, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి, సి.ఎస్.బి, ఐ.టి కోర్ , పోలీస్ కంట్రోల్ రూమ్, సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది హాజరుకావడం జరిగింది.

## ఏకగ్రీవం చేస్తే.. రూ.25 లక్షలిస్తా..!

### గిరయ్య గుట్ట గ్రామస్తులకు సర్పంచ్ ఆశావహుడి ఆఫర్



**అక్షరవిజేత,షాద్నగర్ :** తనను సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ. 25 లక్షలు విరాళం ఇస్తానంటూ గిరాయ గుట్ట తండా పాత్లవత్ నూరియా నాయక్ ఆఫర్ ప్రకటించాడు. వివరాల్లోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా ఫరక్ నగర్ మండల పరిధిలోని గిరయ్యగుట్ట తండా గ్రామ పంచాయతీలో దాదాపుగా 550 మంది ఓటర్లు ఉండగా రిజర్వేషన్ ఖరారైంది.. సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రూ. 25 లక్షలు విరాళంగా ఇస్తానని గిరాయగుట్ట, నా గర్లగడ్డ తండాలకు అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామానికి చెందిన రైతు పాత్లవత్ నూరియా నాయక్ తెలిపారు. తనకు ఏ పార్టీలతో సంబంధం లేకుండా వేదికగా ప్రకటించాడు. అయితే గ్రామ ప్రజలు అందరూ కలిసి దీనిపై గ్రామస్తులు ఎలా స్పందిస్తారనేది వేచి చూడాలి.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్ నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్నఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్ మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట గంగారెడ్డి, మునిపల్లి చిన్నసాయరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

## లోపటిలోగా లైసెన్స్ ఆయుధాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలి

### పోలీస్ కమిషనర్ ఆదేశాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లైసెన్స్ ఆయుధాలు కలిగిన ఉన్న వారు సంబంధిత పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఒక ప్రకటనలో వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపధ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గల వారు అయుధ లైసెన్స్ పొందిన వారు సెక్షన్ 21 ఆఫ్ ఆయుధాల చట్టం 1959 ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని అయుధ లైసెన్స్ పొంది ఉన్నవారు వారి యొక్క లైసెన్స్ ఆయుధాలను సంబంధింత పోలీస్ స్టేషన్లలో ఈనెల 9వ తేదీలోపు జమ చేయ వలసినదిగా నోటిఫికేషన్ ను జారీచేశారు. ఎవరయిన లైసెన్స్ ఆయుధాలు జమ చేయనట్లయితే వారిపై ఆయుధాల యాక్టు ప్రకారంగా చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని సీపీ తెలిపారు. ఎవరైతే ఈ ఉత్తర్వుల నుండి మినహాయింపు పొందగోరుతారో వారు, నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలోని సంబంధిత అధికారిగారికి రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని సిపి తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** గ్రామాల అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళితే అద్భుతాలు సాధించవచ్చని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో తాడేపల్లిగూడెం, నల్లజర్ల మండలాల సర్పంచులు, కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకొని గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సర్పంచ్ పదవి కాలం చివరి రోజుల్లో శిక్షణ ఎందుకని ఎవరు భావించవద్దని రానున్న రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి ఒక పౌరుడిగా మీ భాగస్వామ్యం అవసరం అవుతుందని దానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుం దన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలు కట్టే పన్నుల తోటే జీతాలు తీసుకుంటున్నామనే భావనతో పని చేయాలని ప్రజల సేవకులుగా వ్యవహరించాలని సూచించారు. డ్రామా ఏపిడి జీవీకే మల్లికార్జునరావు మాట్లాడుతూ ఇటు పంచాయతీ నిధులు మరోపక్క ఉపాధి హామీ నిధులతో గ్రామాభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సేవకు కట్టుబడి పని చేసే నాయకుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మన నాయకులు కావడం మన అదృష్టమని వారికి ఏ విషయం నైనా అండగా ఉండాలని కోరారు. ఎంపీడీవో వి చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్పంచులు కార్యదర్శులు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు.

# గ్రూప్ 2 విజేత శివమణికి సన్మానం

వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి మరియు అధ్యాపకులు.




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ లో గల వివేకానంద కళాశాల యాజమన్యాయం 2016 - 2018 కళాశాలలో సిఇసి గ్రూప్ చదివి ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లా టాపర్గా నిలవగా. రాష్ట్ర ర్యాంకులో 7వ స్థానం సాధించారు. గ్రూప్ 2 సాధించడం మాకు కళాశాలకు ఎంతగానో సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి అన్నారు. శివమణికి తల్లి లేకపోవడంతో ఆర్థిక కష్టాలు ఎదుర్కొని చదివే లక్ష్యంగా పెట్టుకుని మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామం నుండి గ్రూప్ 2 విజేతగా నిలబడ్డారు. విద్యార్థులందరూ కూడా మంచి చదువును చదివి వివిధ రంగాలలోని విజేతగా గెలుపొందాలని ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి కోరారు

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



**అక్షర విజేత మరిపెడ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పిలుపునిచ్చారు. ఆయన మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక భార్గవ్ ఫంక్షన్ హాల్ లో మరిపెడ మండల బీఆర్ఎస్ నాయకులతో ఆయన మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలవనున్న అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ప్రారంభించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారని, తీరా గద్దెనెక్కాక విస్మరించారన్నారు. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటు తులం బంగారం ,రైతుబంధు, యువతులకు స్కూటీలు అందించకుండా దగా చేసిందని గుర్తుచేశారు. రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూరియా కోసం రైతులు నిద్రాహారాలు మాని షాపుల ఎదుట పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడితే బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల నిర్వహణపై చర్చించుకోవాలని, విజయానికి అవసరమైన గ్రామ స్థాయి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుడిపుడి నవీన్, కుడితి మహేందర్ రెడ్డి , అచ్యుత రావు ,మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న ,మాజీ ఎంపీపీ గుగులోతు రాంబాబు తేజావత్ రవీందర్, జరుపుల కాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి పరిరక్షించండి

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మండలంలోని న్యాలట గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 240 గల భూమిని కొంతమంది భూకబ్జాదారులు కొంతమంది రాజకీయ నాయకులు కబ్జా చేసి క్రయవిక్రయాలు చేస్తున్నారని అసలైన నిరుపేదలకు కేటాయించబడిన ఇండ్ల స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని ఈరోజు రామన్నగూడెం సిపిఐ గ్రామ కార్యదర్శి పాపయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ప్రభుత్వ భూమిని కబ్జా దారుల నుండి కాపాడలని ప్రభుత్వ అధికారులు వెంటనే ఆ స్థలాన్ని పరిశీలించి గతంలో ప్రభుత్వము ఎవరెవరికి పట్టాలు ఇచ్చారు పరిశీలించి ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని ఈరోజు స్థానిక ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ గ్రామ శాఖ కార్యకర్తలు కిష్టయ్య అంజయ్య సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు







మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి

జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, మంగళవారం వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదని, ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు. ఆది కవిగా ప్రసిద్ధి చెందిన మహర్షి వాల్మీకి రచించిన 'రామాయణం' కేవలం ఒక ఇతిహాసం కాదనీ, అది సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుందనీ అన్నారు.ఈ పవిత్ర గ్రంథం అనాదిగా సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తుంది అని తెలిపినారు.ప్రజలకు సేవ చేస్తూ బాధ్యతాయుతమైన జీవనం గడపడానికి, నిస్వార్థ సేవకు వాల్మీకి మహర్షి ఆశయాలే మనకు మార్గదర్శకమని ఎస్పీ తెలిపినారు. ఈ నివాళి కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి బి.రాములు నాయక్ , ఏవో ఖాజ ఖాయిమోద్దీన్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ డి.వి.పి. రాజు, ఆర్ఐ లు డేవిడ్, అంజాత్ పాషా లతో పాటు పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది కార్యాలయ అధికారులు, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# ప్రతి గడపలో బిజెపి నినాదం ప్రతిధ్వనించాలి

ఎన్నిక ఏదైనా విజయమే మన లక్ష్యం.

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి.

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.





**అక్షర విజేత ఖమ్మం:-** "భారతీయ జనతా పార్టీ నినాదం ప్రతి గడపలోప్రతిధ్వనించాలి. ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపాలి" అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమితమైన జిల్లా కార్యవర్గ సభ్యులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీ పటిష్ఠత, ప్రజల మద్దతు, క్రమశిక్షణపై విస్తృతంగా చర్చించారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, బిజెపి ఇక కోటల్లో లేదా కార్యాలయాల్లో కాదు, గడపగడపలో ఉండాలని చెప్పారు. "బిజెపి ఎక్కడుంది అని ప్రశ్నించే వారికి ఇప్పుడు సమాధానం ఒక్కటే %-% ప్రతి గడపలో బిజెపి ఉంది. ప్రతి ఇంటిలో మోడీ ఆలోచనలే మారుమ్రోగాలి" అని ఆయన ఉత్సాహంగా వ్యాఖ్యానించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. రోజుకు కనీసం 14 గంటలు పార్టీ కోసం కేటాయించాలి, గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు ప్రతి ఓటరుతో సంబంధం పెంచుకోవాలి అని చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను బలంగా ప్రస్తావించారు. "ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. హామీలు ఇచ్చి ఆచరణలో విఫలమైంది. కానీ బిజెపి ఇచ్చిన మాట వృథా కాదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతోంది. ప్రజలకు ఈ సత్యం తెలియజేయడం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత" అని ఆయన అన్నారు. "ఎన్నిక ఏదైనా %-% అది గ్రామపంచాయతి అయినా, మున్సిపల్ ఎన్నిక అయినా లేదా పార్లమెంట్ అయినా విజయం మాత్రం మనదే కావాలి. ఓటు శాతం కంటే విశ్వాస శాతం పెరగాలి. ప్రజల మనసుల్లో బిజెపి విశ్వాసాన్ని నింపాలి. క్రమశిక్షణ, కృషి, కృతనిశ్చయం ఇవే మన పార్టీ బలం. మనం పాదాలమీద నిలబడి పనిచేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించగలుగుతాం" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కమిటీ నాయకులు తమ పరిధిలోని శక్తికేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించి వాటిని బలోపేతం చేయాలని సూచించారు. "ప్రజలకు ఉన్న సమస్యలను క్రమం తప్పకుండా గుర్తించండి, వాటి పరిష్కారం కోసం అధికారులతో చర్చించండి. సమస్య పరిష్కారమే మన పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకం పెంచే మార్గం" అని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో బిజెపి పోటీ ఖాయం అని వెల్లడించారు. "ఎవరెవరు ఎక్కడ పోటీ చేయాలనుకుంటున్నారో వివరాలను వెంటనే పంపించండి. అర్హులైన వారికి తగిన అవకాశాలు ఇవ్వబడతాయి. ప్రతి స్థానంలో గెలవడం లక్ష్యంగా ముందుకెళ్లాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు నూతన కమిటీ సభ్యులందరినీ అభినందించి సన్మానించారు. నూతనంగా నియమితమైన కార్యవర్గ సభ్యులు పార్టీ పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేసి, జిల్లా అధ్యక్షుడి మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, నలగట్టు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ఖండిస్తున్నాం

ఇలాంటి సంఘటనల వల్లే ప్రపంచ దేశాల ముందు ఇండియా పరువు పోతుంది

కొందరు కుట్రపూరితంగా దాడులు చేస్తున్నారని అనుమానం ఉంది

పేదలు వర్గాల వ్యక్తులు అత్యున్నత స్థానాలలో ఉంటే కొంతమందికి మింగుడు పడటం లేదు

బీఎస్పీ నేత, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్



**అక్షరవిజేత,షాద్నగర్ :** దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని బీఎస్పీ నేత రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ ఖండించారు.ఇది స్వతంత్ర న్యాయవ్యవస్థ పై దాడిగా ఆయన అభివర్ణించారు.విదేశీయుల దండయాత్రలో ఒక విగ్రహం తల విరిగితే, దానిని ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధీనంలో ఉన్నందున మీరు అక్కడ వెళ్లి కలవండని ప్రధాన న్యాయమూర్తి గారు చేసిన సూచనలను తప్పుగా ప్రచురిస్తూ సోషల్ మీడియాలో కొంతమంది కుహన మేధావులు సనాతన ధర్మాన్ని కించపరిచినట్లుగా తప్పుడు విషయాలని ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ద్వేషంతో పరిపాలన చేసే మీరు దేశాన్ని అభివృద్ధి చేయలేరని అది మీ చేతగానితనానికి నిదర్శనం అని తెలిపారు. పేద వర్గాల వ్యక్తులు అత్యున్నత స్థానాలలో ఉన్నందుకు కొంతమందికి మింగుడు పడటం లేదని ప్రధాన న్యాయమూర్తి దాడి వెనుక ఇతరుల హస్తం ఉంటుందని అనుమానం మాకు ఉందని ఆయన తెలిపారు.ఇలాంటి సంఘటనల వాళ్ళని ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని దుయ్యబట్టారు .బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాకేశ్ కిషోర్ అనే న్యాయవాదిని దేశంలోని కోర్టులలో ప్రాక్టీస్ చేయకుండా నిషేధిస్తూ ఆయనను సస్పెండ్ చేయడం శుభపరిణామం అని తెలిపారు..

# పెన్షనర్ల బకాయిలకై నెలకు వెయ్యికోట్లు కేటాయించాలి

ఎస్ జి పి ఏ టి డిమాండ్





**అక్షర విజేత ఖమ్మం : -** ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లిప్తవైఖరి శోచనీయమని, నెలకు వెయ్యికోట్లు కేటాయించి పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు చేయాలని ఎస్జీపిఏటి రాష్ట్ర కార్యదర్శివి.మేరిఏసుపాదం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నాడు కృషి భవన్లో ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మేరిఏసుపాదం, పరిశ పుల్లయ్యలు పెన్షనర్ల సమస్యలపై మాట్లాడారు.మార్చి 2024 నుండి ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లు తమకు రావలసిన ఉద్యోగవిరమణ బకాయిలు రానందుక ఆర్థికంగా అష్టకష్టాలు పడుతున్నారని, వారు అనుభవిస్తున్న మానసిక క్షోభ చెప్పలేమని మేరిఏసుపాదం చెప్పారు. ఉద్యోగ విరమణ బకాయిలు రాక పలువురు పెన్షనర్లుతనువు చాలించారని, ఉద్యమం ఉధృతం కాక ముందే పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని మేరిఏసుపాదం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దశాబ్దాలపాటు వివిధ హోదాలలో సమాజానికి విశిష్ట సేవలు చేసి ఎంతో గౌరవం సంపాదించిన వేలాది పెన్షనర్ల బకాయిల చెల్లింపుల పట్ల ప్రభుత్వం నిర్లిప్త వైఖరి శోచనీయమని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అన్నారు.ప్రజా ప్రభుత్వం లో సీనియర్ సిటిజన్లు అయిన పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని, ప్రతినెలా కనీసం వెయ్యి కోట్లు పెన్షనర్ల బకాయిలకై కేటాయించి చెల్లింపులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) డిమాండ్ చేస్తున్నట్టు సంఘ జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.రానున్న కాలంలో పెన్షనర్లు పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సంసిద్ధం కావాలని ఎస్జిపిఏటి అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లను కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్,ఆర్థిక కార్యదర్శి గుర్రాలశ్రీనివాసరావు, ఊడుగు వెఃకటేశ్వర్లు, తాడిఅంజలి, లక్ష్మీసుజాత,అన్నమ్మ, ప్రసాదరావు, సుధాకర్, కృష్ణారావు, వీరభద్రరావు, నాగరాజు, మహ్మద్ హుస్సేన్, మధుసూదనరెడ్డి,భద్రయ్య, కిష్రావు, వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పోటీ చేస్తున్నది

సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ

ఖమ్మం డివిజన్ కమిటీ.





**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వేసిన విషయం అందరికీ తెలిసినదే. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ పరిధిలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్లు, రఘునాథపాలెం మండలాలలో పార్టీ నిర్మాణం ఉన్న గ్రామాలలో పోటీ చేస్తుందని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు చేసి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా గ్రామీణ ప్రాంతంలో పాలనను గాలికి వదిలేసిందన్నారు. పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలో పనులు నడవక గ్రామాలు, మండలాలు గ్రామీణ ప్రాంతాలు మొత్తం దుర్భరంగా ఉన్నాయన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పిటిసి, పంచాయతీ పరిషత్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దళారులు, పెత్తందారులు, డబ్బులు వెదజల్లి ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటును సరుకుగా మార్చి ఓటుకు నోటు అనే పద్ధతిని ప్రవేశపెట్టి ప్రజల ఓట్లను కొనుగోలు చేసి గ్రామాలపై ఆధిపత్యం చలాయించాలని చూస్తున్నారన్నారు. దొరపాలన కొనసాగించిన టిఆర్ఎస్ పార్టీ, వాగ్దానాలు అమలు చేయలేని, అసమర్ధ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ తమ దళారులను, తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రజల పైకి ఉసిగొలిపి గ్రామీణ ప్రాంతాలపై దౌర్జన్య పూరితంగా అధికారం కోసం ఆరాటపడుతున్నారన్నారు. అనేక తప్పుడు మార్గాలను అనుసరించి ఏ విధంగానైనా పంచాయితీలను గెలుచుకొని ప్రజలను మోసం చేయడానికి సిద్ధపడుతున్నారన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు నిజాయితీపరులైన కమ్యూనిస్టుల పక్షాన నిలవాలన్నారు. ప్రగతిశీల శక్తులు, విప్లవ పార్టీలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలందరూ బలపరచాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా వార్డులు, గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పోటీ చేయడానికి స్థానిక కమిటీలను అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్, పి మోహన్ రావు, షేక్ సుబహాన్, వివి రావు, వై జానకి, టి మురళి, కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాసిం ఖాన్, జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.ా

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై మనువాద శక్తుల దాడి దేశ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదం

### సిజేఐ పై దాడి పట్ల ఆర్ఆర్ఎస్ చీఫ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి..

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్

### కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో కండ్లకు నల్ల గంతలతో నిరసన ర్యాలీ.




**అక్షర విజేత ఖమ్మం:** భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని కెవిపిఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం న కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ నుండి ఎన్నెస్పీ క్యాంప్ గేట్ వరకు కండ్లకు నల్ల గంతలను ధరించి నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన సభలో మనోహర్ పాల్గొని మాట్లాడుతూ నిన్న సుప్రీంకోర్టులో జరిగిన ఈ దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలిక్కి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగానే చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం, దేవుళ్ళు, సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీలు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేను పూజించాలని చెప్పే సనాతన భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులుగా తయారయ్యి ఇలాంటి దుశ్చర్యలకు, దాడులకు పూనుకుంటున్నారని, ఇదీ దేశ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సి జే ఐ పై మనువాద ముసుగులో జరిపిన దాడి పట్ల ఆర్ఆర్ఎస్ చీఫ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, బోట్ల సాగర్, ఎస్ కె సైదులు, కర్లకుంట నరేష్, సి హెచ్ వీరభద్రం, వెల్తూరు రామనాథం, బాలు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు భారీ ఏర్పాట్లు

### అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు..

### మూడు రోజులపాటు పటాన్చెరులో క్రీడా సంబరాలు..

### క్రీడల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు

### మూడు రోజులపాటు క్రీడాకారులకు వసతి సౌకర్యాలు..

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..





**అక్షర విజేత పటాన్చెరు :** పటాన్చెరు పట్టణంలోకి మైత్రి మైదానం కేంద్రంగా ఈనెల 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్చెరువు పట్టణంలోని మైత్రి స్పోర్ట్స్ క్లబ్ భవనంలో క్రీడల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు 200 వందల మంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. క్రీడల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజులపాటు పటాన్చెరు కేంద్రంగా జరగబోతున్న స్కూల్ గేమ్స్ క్రీడలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జిహెచ్ఎంసి డిబేట్ కమిషనర్ సురేష్, మండల విద్యాశాఖ అధికారులు పిపి రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప సమస్యలపై కమిషనర్,హనుమంత్ రెడ్డిని కలిసిన రామచంద్రనాయక్ బృందం





**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి ప్రారంభమైంది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన హనుమంత్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రనాయక్ మరియు వారి మిత్ర బృందం మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా రామచంద్రనాయక్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను వివరించారు. ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీ, సాయినగర్, రాజధాని హైస్కూల్ గుండా వెళ్లే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పనులు గత 15 నెలలుగా నిలిచిపోయాయి అని తెలిపారు. రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెం. 55 నుండి 66 వరకు పెద్ద పెద్ద బండరాళ్లు రహదారిపై వదిలిపెట్టి, కాంట్రాక్టర్ బడ్జెట్ సమస్యల కారణంగా పనులు ఆపివేశారని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా గతంలో వేసిన సీసీ రోడ్లు పగలగొట్టి, కొత్త పైపులైన్ పనులు మొదలుపెట్టి, తిరిగి రోడ్లు వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అధికారులు మరియు కాంట్రాక్టర్‌ను పిలిపించి నిలిచిపోయిన డ్రైనేజీ పనులను తక్షణమే పూర్తి చేయాలని, అలాగే అంబేద్కర్ విగ్రహం నుండి 55, 69, 70, 71 బ్లాకుల వరకు, అలాగే మదర్ తెరిసా విగ్రహం నుండి సాయిబాబా ఆలయం, రాజధాని హైస్కూల్ వరకు ఉన్న రోడ్లపై సీసీ రోడ్లు వేయాలని కోరినట్లు తెలిపారు.రామచంద్రనాయక్ విన్నపానికి వెంటనే స్పందించిన హనుమంత్ రెడ్డి , సంబంధిత అధికారులను సంప్రదించి పనులు త్వరగా ప్రారంభించేలా సూచించారు. కమిషనర్ సాబీర్ అలీ కూడా కిందిస్థాయి అధికారులను పిలిపించి 4%-%5 రోజుల్లో పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా, రాందాస్, జార్జ్, నవీన్, రాజేష్, ఎల్లాస్వామి తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబానికి మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామం లో మ్యాతరీ జనార్దన్ బి ఆర్ ఎస్ కార్యకర్త అనారోగ్యం తో మృతి చెందారు. ఇట్టి విషయాన్నీ తెలుసుకొని శ్రీకాంత్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అంత్యక్రియలకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఘనపూర్ మాజీ సర్పంచ్ కల్పన శంకర్ వారి అంత్యక్రియలకు 5వేల ఆర్థిక సహాయం చేసారు. మొత్తం కలిపి 10000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం మాజీ ఎంపీటీసీ బిచ్చన్న ఆధ్వర్యంలో పార్టీ ప్రెసిడెంట్ పి మచ్చేందర్, ఎం సంతోష్. ఎం ప్రభాకర్, లాలయ్య, నాగయ్య స్వామి. జోగు రాజు, నరేందర్ హనుమంతు, అంజయ్య, మ్యాతరీ రాజు, జోగు రమేష్, సిదప్ప, ఎండి రహీం తదితులు వెళ్లి వారి కుటుంబానికి అందజేశారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి జిల్లా కార్యదర్శి ఎస్ కె గౌస్

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ కు వినతి పత్రం అందజేత.





**అక్షర విజేత / బుట్టాయగూడెం :** బుట్టాయిగూడెం మండలం కోట రామచంద్రాపురం ఐటీడీఏ కార్యాలయంలో సిపిఐ యం యల్ ప్రజా పంథా ఏలూరు జిల్లా కమిటీ, జిల్లా స్థాయి అధికారుల రివ్యూ మీటింగ్ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్ కె గౌస్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయకు వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ పెదవాగు ప్రాజెక్టు గండి నిర్మాణం పూర్తి చేయాలని, 2022గోదావరి వరదలను బట్టి మండలాన్ని యూనిట్ గా పరిగణించాలన్నారు. పోలవరం నిర్వాసితులందరికి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని, పోడు సాగు దారులకు పట్టాలుఇవ్వాలని కోరారు.మేడేపల్లి నుండి వసంత వాడ వరకు పెదవాగు పరివాహక గ్రామాల్లో త్రీ పేస్ కరెంట్ లైన్ వేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రామవరం, నార్లవరం గ్రామ పంచాయతీలకు మరియు ఎర్ర గోడ, గుండ్ల మడుగు గ్రామాలకు ఇండ్ల కాలనీలు, తాగు నీరు, రోడ్లు, కరెంట్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అల్లూరి నగర్ పంప్ హౌస్ ద్వారా మేడేపల్లి మరియు రామవరం గ్రామ పంచాయతీలకు సాగు నీరు ఇవ్వాలని కోరారు. 2022 కటీఫ్ గా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గద్దల ముత్యాల రావు, పోలవరం డివిజన్ పార్టీ కార్యదర్శి కట్టం ముత్యాల రావు, మేడేపల్లి సర్పంచ్, ఎంపీటీసీ తుర్రం తమ్మయ్య, జిల్లా కార్యదర్సులు, ఎస్ కె మున్ని, తుర్రం నవీన్, మిరియాల సీతారాముడు,కట్టం అర్జున్, పాయం వెంకయ్య, మరియు కలుముల దుర్గా రావు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ళు రాకుండా కుట్ర చేస్తున్నారు

### దడువాయి సంఘం నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మార్కెట్ కమిటీలో కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ కేటాయింపులో ఏ నాయకుడికి ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఎవరు కూడా తమకు డబ్బులు అడుగలేదని డబుల్ బెడ్ రూం ఇళ్ళు రాకుండా కుట్ర చేస్తున్నారని దడువాయి సంఘం అధ్యక్షులు నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ లో హమాలీ సంఘం భవనంలో గుమస్తా, దడువాయి, హమాలీ, చాటా కార్మికుల సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రద్ధానంద్ గంజ్ లో పని చేసే కార్మికుల పొట్టన కొట్టాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని , కుట్ర పూరితంగానే డబుల్ బెడ్ రూం ఇళ్ళు రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీలో గుమస్తా, దడువాయి, హమాలీ, చాటా సంఘాలు ఉన్నాయని వారిలో వాస్తవంగా ఇళ్ళు లేని వారిని 120 మందిని గుర్తించి ఆధార్ కార్డులు, ఫోటోలు సంబంధిత అధికారులకు ఇచ్చామని అవి ఎంక్వైరి దశలో ఉన్నాయని తెలిపారన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుమాస్తా సంఘం అధ్యక్షులు బాలాంజనేయ, ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీంధర్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు పరుశురాం, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, చాటా సంఘం అధ్యక్షురాలు అనుసూయ, సెక్రటరి గణేష్, గౌరవ సలహాదారులు ప్యాట వెంకటేశం, మల్యాల రాములు, కొండ వెంకటేశం, మల్లేష్, దాత్రిక ప్రకాష్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే రాజా సింగ్ పై 5వ టౌన్ లో ఫిర్యాదు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ పై ఫిర్యాదు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం పై ద్వేషపూరిత ప్రసంగం మత సామరస్యాన్ని దెబ్బతీస్తుందని ఆయనపై కేసు నమోదు చేసి అవసరమైన చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరుతూ నిజామాబాద్ నగరంలోని శాంతినగర్ కు చెందిన కెకెకె గ్రూప్ సభ్యులు శేక్ నసు, శేఖ్ ఫైసల్, శేఖ్ లాయక్, మహమ్మద్ ఇసాక్, షేక్ ఖలీల్ లు స్థానిక 5వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓకు మంగళవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దసరా సందర్భంగా హైదరాబాద్‌లోని గోషామహల్‌కు చెందిన ఎమ్మెల్యే రాజాసింగ్ ఇండోర్ మధ్యప్రదేశ్‌ను సందర్శించిన సందర్భంగా ద్వేషపూరిత ప్రసంగం చేశారని, అందులో ఆయన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం పై “జింకా బాప్ 1400 సాల్ సే చుప్కే బైతా హై ఉంకీ ఔలాడే ఐ లవ్ కే బ్యానర్ లేకే గమ్ రహే హై” అని అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని, ఇటువంటి ప్రకటనలు అత్యంత రెచ్చగొట్టేవి, మత ద్వేషాన్ని వ్యాప్తి చేయడం, ప్రజా శాంతికి భంగం కలిగించడం, రాజకీయ లాభం కోసం హిందూ, ముస్లిం వర్గాల మధ్య సామరస్యాన్ని, సోదరభావాన్ని దెబ్బతీయడం లక్ష్యంగా ఆయన మాట్లాడడం జరిగిందన ఫిర్యాదులో ఆరోపించారు. రాజా సింగ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో కేసులో ముగ్గురికి 2 రోజుల జైలు శిక్ష, 13 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 16 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ సార్ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జాన్ మేడం ముందర హాజరుపరచగా 13 మందికి రూ.19500 విధించగా మరో ముగ్గురికి 2రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని ఇన్ స్పెక్టర్ తెలిపారు. జైలు శిక్ష పడిన వారిలో మహమ్మద్ జహీర్ (చంద్రశేఖర్ కాలనీ), లంబడి అర్జున్ (సాతాపూర్), గొడుగు (నరసాపూర్)లకు 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని తెలిపారు.

## హామీలను నెరవేర్చలేని పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ విలేకరులసమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని మాటలు చెప్పి తెలంగాణలో తొలి ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పిడోకా చేసింది కేసీఆర్,దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని డోకా చేసింది టిఆర్ఎస్ పార్టీ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తానని డోకా చేసింది టిఆర్ఎస్ పార్టీ ,తెలంగాణలో ఒక్క డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను డోఖచేశారు.10సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేకుండా డోకా చేసింది కెసిఆర్ తెలంగాణ ఇస్తే ఇలాంటి అధికార అనుభవించకుండా చేసింది రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటా అని చెప్పి డోకా చేసింది కేసీఆర్, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల చేసిన ఘనత మీది కెసిఆర్ అమరుల కుటుంబాలను ఉద్యమ కళాకారులను డోకా చేసింది మీరు మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసింది మీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34% నుండి 23% దానికి పడగొట్టింది మీరు కాదా ధరణి పేరుతో రైతులను ఇబ్బంది పెట్టి భూములను ఆక్రమణకు గురి చేశారు.యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని డోకా చేసిన మీరు కాంగ్రెస్ పార్టీ గురించి తప్పుగా మాట్లాడడం కరెక్ట్ కాదని, రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా రేపాక రాజేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో గణపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి సమక్షంలో గణపురం మండలం నగరం పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రె రవి ని రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానిచడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికంటి రవికిరణ్, దొంగల రాజేందర్, పెండ్యాల రాజు జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య మండల నాయకులు పాల్గొన్నారు.

## రావులపెంట వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

### శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ ఖమ్మం జిల్లానాయకులు.



**అక్షర విజేత ఖమ్మం:-** సూర్యాపేట జిల్లా మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన రావులపెంట వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కొక్కిరేణి గ్రామంలోని దశదిన కార్యక్రమాలకు హాజరైన శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారు వెంకన్న కి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు రావులపెంట వెంకన్న కి ఒక బాబు పాప ఉన్నారు వారి సతీమణిని ఓదార్చిన కమిటీవారు పిల్లల చదువుల విషయంలో తగిన సహాయం అందిస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు దరిపల్లి విద్యా సంస్థల అధినేత డా౹౹ దరిపల్లి కిరణ్ మరియు శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ శాలివాహన ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపాటి హనుమంతరావు సయుక్త కార్యదర్శి గుమ్మిడెల్లి సైదారావు యూత్ అధ్యక్షులు రాచర్ల రాజు వరికొల్లు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన ఎల్లారెడ్డి , జుక్కల్ ఎమ్మెల్యేలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావులు నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో పరామర్శించారు. గత నెల 29న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్నఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావులు మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేకుల పల్లి లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అమ్మ లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. ఎమ్మెల్యే ల వెంట కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# మరుగునపడ్డ క్రీడా ప్రాంగణం

నిర్వహణ లేక తుప్పు పట్టిపోయిన క్రీడా పరికరాలు.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల గ్రామంలో గత తెలంగాణ ప్రభుత్వం లక్షల రూపాయలు పోసి అట్టహాసంగా ప్రారంభించిన క్రీడా ప్రాంగణం నేడు బోసిపోయి ఉంది. నిర్వహణ లేక క్రీడా పరికరాలుతుప్పు పట్టి మరుగున పడి పోతున్నాయని అధికారుల పనితీరుకి ఈ క్రీడా ప్రాంగణమే నిదర్శనమని యువకులు అంటున్నారు. నేటి యువతకు క్రీడా స్ఫూర్తి ఎంతైనా అవసరమని దానివల్ల ఒత్తిడిలను తగ్గించుకునే, స్వీయ నియంత్రణ ఏర్పడుతుందని ఇకనైనా అధికారులు మేల్కొని మండల స్థాయిలో ఉన్న అన్ని క్రీడా ప్రాంగణాలను అందుబాటులోకి తేవాలని కోరారు. తక్షణమే మరమ్మత్తులు చేసి, ఎప్పటికప్పుడు నిర్వహణ చేస్తూ యువతకు అందుబాటులోకి తేవాలని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గాగిల్లాపూర్ గ్రామస్థుల సమస్యలకు పరిష్కారం తప్పనిసరి బొంగునూరి కిషోర్ రెడ్డి



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామస్థులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో ఎదురవుతున్న పలు సమస్యలను వివరించారు. గ్రామంలోని మౌలిక వసతుల లోపం, రహదారి మరమ్మతులు, నీటి సమస్యలు, మురుగు కాలువల నిర్వహణ వంటి అంశాలను గ్రామస్థులు ప్రస్తావించారు.గ్రామస్థుల విన్నపాలను శ్రద్ధగా విన్న కిషోర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, "మీ సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ప్రజల అభ్యర్థనలకు తక్షణమే స్పందించేలా కృషి చేస్తానని తెలిపారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్థం చేసుకొని వెంటనే స్పందించినందుకు కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# మాగనూరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత కృష్ణ :** మాగనూరు మండలంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నికున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గా రాజు , అధ్యక్షుడిగా నమస్తేతెలంగాణ రిపోర్టర్ దండు రాము, ఉపాధ్యక్షుడిగా సగరం రాజు,గొల్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా పి.సురేష్ కార్యదర్శిగా శివ , కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారుడుగా చంద్రశేఖర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. అన్ని విధాలుగా అందరినీ కలుపుకొని నడుస్తున్నాని అన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు ఎయిడ్స్ హెచ్.ఐ.వి లపై అవగాహన సదస్సు

హెచ్.ఐ వి ఎయిడ్స్ అంటువ్యాధి కాదు.

వై.ఆర్.జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ పథకం జిల్లా కోఆర్డినేటర్ టి.రామిరెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం వై.ఆర్.జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ పథకం జిల్లా కోఆర్డినేటర్ టి.రామిరెడ్డి ఆధ్వర్యంలో 9,10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పైన, సుఖ వ్యాధులు, అంటువ్యాధులు, క్షయ వ్యాధి పైన అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారికి వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. క్షయ వ్యాధి లక్షణాలు ప్రతిరోజు సాయంకాలము వరుసగా తగ్గటం, జ్వరం రావడం, బరువు తగ్గటం జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కళ్ళు వరుసగా పది రోజులు దగ్గుతుంటే వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని వాటికి ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా ఇస్తుందని చెప్పారు. హెచ్.ఐ వి ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వివరించారు. చెడు ప్రవర్తన వల్ల వస్తుందని ప్రతి ఒక్కరూ చెడు ప్రవర్తన, లైంగిక సంబంధాలకి దూరంగా ఉండాలని చెప్పారు. హెచ్.ఐ.వి తెలియని వాళ్ళతో అలైంగిక సంబంధాలు, రక్త మార్పిడి, శుభ్రం చేయండి నీడిల్స్ ద్వారా వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. కాబట్టి నేటి విద్యార్థులు రేపటి పౌరులని గుర్తు చేశారు. ఆరోగ్య జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోఆర్డినేటర్ రామిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఉపాధ్యాయ బృందం, 80 మంది విద్యార్థులు, లింక్ వర్కర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం..



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం జరిగినది. చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరావు 12మంది చిన్నారులు చేత చేయించారు. మండలంలో మిగిలి వారు ఫిజియోథెరపీని చేసుకోవాలని ఆయన కోరారు. చిన్నారులు తల్లిదండ్రులను ఇంటి వద్ద చే యా వ్యాయామాలు, పౌష్టికాహారాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు రాంబాబు శ్రీనివాస్ చిన్నారులు తల్లిదండ్రులు తదితరు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే శక్తులతో పని చేస్తాం

మల్లు నాగార్జున రెడ్డి సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత మునగాల :-** మునగాల :- స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే శక్తులతో పనిచేస్తామని పనిచేస్తామని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు మంగళవారం సిపిఐఎం మండల కమిటీ సమావేశం సిపిఐ ఎం పార్టీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నీతి నిజాయితీగా పనిచేసే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపర్చి గెలిపించాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచనను సిపిఐఎం స్వాగతిస్తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ హక్కులను బిజెపి హరిస్తోందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలో బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు వీ వెంకన్న, డి స్టాలిన్ రెడ్డి, ఎస్ పిచ్చయ్య, బి ఉపేందర్, జె కొండారెడ్డి, డి జ్యోతి, వెంకట కోటమ్మ, బ్రహ్మం, ఎం గోపయ్య, ఎస్ నరసయ్య, మల్లారెడ్డి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

# రోజరి హై స్కూల్ నందు షీ టీం వరంగల్ వారి అవగాహన సదస్సు





**అక్షర విజేత ఏం ఉమ్మడి వరంగల్ ప్రతినిధి :** హనుమకొండ ఇప్పుడున్న కాలంలో జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ అన్నారు. హన్మకొండ రోజరి హై స్కూల్లో దాదాపు 100మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై, తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ వినియోగించుకోవాలి అని అన్నారు.ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ కి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రోసరి హై స్కూల్ హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయు లు మరియు షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# టి జి ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మర్యాద

పూర్వకంగా కలెక్టర్ ని కలి సిన నూతన కార్యవర్గం

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా.





**అక్షర విజేత ఖమ్మం:-** ఐ డి వో సి కలెక్టరేట్ ఖమ్మం నందు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐ.ఏ.ఎస్. ని జిల్లా టీజీవో అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు నీ, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లెల రవీంద్రప్రసాద్ నీ , ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు నీ , టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా కొండపల్లి శేషు ప్రసాద్ నీ ,కలెక్టర్ కి పరిచయం చేయడంజరిగింది. కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం.. ఈ సందర్భంగా టీజీవో కార్యాలయానికి స్థలం కోసం గతంలో పలుమార్లు దరఖాస్తు పెట్టుకోవడంజరిగింది .ఇప్పటివరకుకూడా ముందుకుసాగలేదు . .తాత్కాలికంగా కేటాయించిన ప్రస్తుత బిల్డింగ్ నీ కేటాయించవలసిందిగా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది . ప్రస్తుతానికి ఉద్యోగుల సమస్యల పైన వచ్చిన వారికి తాత్కాలికంగా ఐ డి వో సి లో ఒక రూమ్ నీ కేటాయించవలసిందిగా కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ అగ్రికల్చర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ రావు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరీష్ డాక్టర్ సెక్రటరీ డాక్టర్ రాకేష్ కుమార్ , జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్ అరుణకుమారి అరుణ జ్యోతి. కరుణ శ్రీ బి. కిషోర్ ఉమామహేశ్వర్ రెడ్డి పవన్ కుమార్ డాక్టర్ కే. కిరణ్ కుమార్ డాక్టర్ పి రవికుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలెక్టర్ నీ కలవడం జరిగింది.

# పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పరమ పవిత్రమైన పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్న నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ వేడుకలకు ఆహ్వానించారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ మంగళవారం ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకల్లో పాల్గొనడం నా అదృష్టం, మానవాళి సేవలో స్వామి వారు చూపిన అహర్నిశ తపన, ఆధ్యాత్మికతతో కూడిన మానవతా సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్లోబల్ కౌన్సిల్ సభ్యుడు చలం, సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. వెంకట్రావు, రాష్ట్ర ట్రస్ట్ కార్యదర్శి శేషసాయి, జాతీయ కార్యవర్గ సభ్యులు గోపీకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ తిరుమల నగర్ లో సమస్యలను పరిష్కరిస్తాం బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ న్యూ తిరుమల నగర్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్తామని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, రోడ్డు పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కాలనీలోని ఉన్న సమస్యలను కమిషనర్ సరస్వతి, దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న కాలనీలా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ యాదయ్య,శివాజీ శివరాం రెడ్డి, ఈదయ్య, ఏ నారాయణ, ఇస్మాయిల్, మధు, రవి, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ ఎల్ కాలువలో పడి వ్యక్తి మృతి



**రేవల్లి ఎస్ఐ రజిత అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని పి.ఆర్.ఎల్ కాలవలో సలీం(33) అనే వ్యక్తి కాలువలో పడి మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై రజిత వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సలీం పాషా ఆదివారం నుండి కనిపించడం లేదు దీంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతుకుతుండగా మంగళవారం ఉదయం రేవల్లి శివారులోని పి ఆర్ ఎల్ కాలువలో నీటిపై తేలి చనిపోవడం కనిపించాడు . సలీం అన్న జహంగీర్ ఫిర్యాదు మేరకు రేవల్లి సబ్ ఇన్స్పెక్టర్ రజిత కేసు నమోదు చేసి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేయమైనదని తెలిపారు.

# గూడూరు గురుపీఠంలో అభిషేక అర్చనలు ప్రత్యేక పూజలు!

గురు పీఠం ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న గూడూరు శ్రీగురుపీఠంలో మంగళవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్దలతోపూజా కార్యక్రమాలు నిర్వహించారు. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించారు.శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించారు.ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ ఈ అవకాశం ను సద్విని చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకు ట్రస్ట్ తరుపున గూడూరు శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోనిజి. శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కల్లూరి వెంకటేష్, ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్త,స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్, కొంతాన్ పల్లి కే. సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్. కొత్త గొల్ల యాదగిరి భక్తులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి సరికాదు

సుప్రీం కోర్టు సీజేఐ పై దాడి పట్ల మాజీ ఎంపీ నామ ఖండన.



**అక్షర విజేత ఖమ్మం-** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి సంఘటనను బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. న్యాయవ్యవస్థపై దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలు సరికాదన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తిపై దాడి ప్రయత్నం జరగడం ఆందోళనకరమని నామ అన్నారు. ప్రజల న్యాయహక్కులను కాపాడే న్యాయమూర్తులపై దాడి ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య గౌరవాన్ని దెబ్బతీసిన చర్యగాఅభివర్ణించారు. దాడి యత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమూర్తుల భద్రతను మరింత పటిష్టపరిచి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టడంలో ప్రభుత్వం, న్యాయవర్గాలు, ప్రజాసంఘాలు సమన్వయంతో ముందుకు రావాలని నామ పేర్కొన్నారు.

# కేటిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ తమ పుట్టినరోజు సందర్భంగా మరియు కేటిఆర్ విదేశీ పర్యటన ముగిసిన అనంతరం ఆయన హైదరాబాద్ నందినగర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటిఆర్ శంభీపూర్ క్రిష్ణని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.క్రిష్ణ పార్టీ కార్యకలాపాలపై, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై కేటిఆర్ తో చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మ పీఠం పై దాడి హేయమైన చర్యబి

## బరితెగించిన మతోన్మాదిని శిక్షించాలి.

## లౌకిక, ప్రజాస్వామిక,రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి .

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** :దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బరితెగించిన మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిషోర్ ఒక్కసారిగా తన స్పోర్ట్స్ షూ తీసి, సిజెఐపైకి విసిరే ప్రయత్నం చేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు.సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదు అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కుసంఘీభావంగా,అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని, ఖండించదగినదని, ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని,స్వతంత్ర న్యాయవ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, సంఘ్ పరివార్ శక్తులు దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పై,న్యాయ సమీక్ష శక్తి పై లౌకికవాద భావనపై దుర్మార్గపు దుర్భాషలతో ప్రచారంలో భాగంగా దీనిని చూడాలని అన్నారు.దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం కలిగినవారు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థపై దాడి జరిగి 24 గంటలువుతున్నా ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్ర పతినోరు మెదపకపోవడం రాజ్యాంగం పట్ల రాజ్యాంగ వ్యవస్థల పట్ల ఏ పాటి గౌరవం ఉందో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.సనాతన ధర్మం అంటే దాడులు చేయడమా అన్నారు.వందేండ్ల ఆర్ఎస్ఎస్ సంఘపరివారశక్తులు నేర్పుతున్నది ఇదేనా అన్నారు.వందేళ్ల ఆర్ఎస్ఎస్ కార్యచరణ వ్యవస్థ పై దాడి చేయడానికి సిద్ధమయిందా! అన్నారు.ధర్మ పీఠం పై దురాక్రమణ దాడి జాతి విచ్చిన్నానికి నిదర్శనం అన్నారు.సనాతన ధర్మం పేరుతో మను ధర్మాన్ని



ప్రతిష్ఠంచదలుచుకొని ఈ దాడులకుతెగబడుతున్నారన్నారు.అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ ధర్మం కంటే ఈ భారత దేశంలో మరేధర్మం గొప్పది కాదన్నారు. రాజ్యాంగ వ్యవస్థను ఉంచదల్చుకోలేకనే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన మేధావి ఆ వ్యవస్థ మీద కూర్చోవడం బిజెపి జీదించుకోలేక పోతుందన్నారు. భారతదేశాన్ని ఆదునికరించింది. రాజ్యాంగ ధర్మం అన్నసంగతి యాది మరువొద్దు అన్నారు. లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ ధర్మాన్ని కాపాడు కోవాలన్నారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల విలువలు ఉన్నవాల్లు ఒక దగ్గరకు రావాలన్నారు. ఈ చర్యను భారత సమాజం ముక్తకంఠతో ఖండించాలన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.

**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మానవత్వానికి దారి చూపిన వాల్మీకి, రామాయణం వంటి మహాగ్రంథాన్ని రాసి సమాజానికి నీతి, ధర్మం, సత్యం అనే విలువలను బోధించారనీ అన్నారు. తరువాత చిన్నంబావి మండలం పరిధిలోని పెదమారు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వడ్డేమాన్ బిచ్చన్న అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమవేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. ప్రజలు ఎక్కడికెళ్లినా కేసీఆర్‌ను ఊడగొట్టి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారాని వారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలను భారీ మెజార్టీతో గెలుచుకోవాలన్న లక్ష్యంతో ప్రతి గ్రామంలో కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ తరపున ఆశావహులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సమన్వయంతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు.



రిజర్వేషన్ అనుకూలంగా రాలేదని నిరుత్సాహపడవద్దు. పార్టీ ఇచ్చిన అవకాశాల కోసం కృషి చేసి ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలనీ ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ 22 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4000, దివ్యాంగులకు రూ.6000 పింఛన్, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్‌కు తులం బంగారంరైతు భరోసా నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీ



వంటి వాగ్దానాలు అన్ని బాకీగా ఉన్నాయి. ఈ బాకీ కార్డులను కాంగ్రెస్ వైఫల్యానికి సాక్ష్యాలుగా ప్రతి కార్యకర్త వినియోగించాలి అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి, కేసీఆర్ నాయకత్వానికి కానుకగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా గులాబీ జెండా మళ్లీ ఎగురవేయాలని ఆహ్వానించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ టి. సోమేశ్వరమ్మ, గోవిందు శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు తగరం లక్ష్మి కురుమయ్య ,మాజీ ఎంపీపీ చెల్లపాడు తిరుపతయ్య, జయ గౌడ్ రాజేశ్వర్ రెడ్డి, ఆనంద్ యాదవ్, మండల నాయకులు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగ విరుద్ధమైన చర్య

## సనాతన ధర్మం పేరుతో అభ్యుదయవాదులు, మేధావులు పై దాడులకు పాల్పడుతున్న ఆర్ఎస్ఎస్

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

## దళిత మేధావులపై దాడులు చేస్తే సహించం

## మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరెక్క సంజయ్

**అక్షరవిజేత,సూర్యాపేట ప్రతినిధి :** సనాతన ధర్మం పేరుతో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడికి పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. ఈరోజు కెవిపిఎస్,మాల మహానాడు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుప్రీంకోర్టులో ఖజురహోలోని విష్ణుమూర్తి విగ్రహం పై వచ్చిన పిటిషన్ విషయంలో ఆర్కియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా అనుమతితో



విగ్రహ పునర్నిర్మాణం చేపట్టాలని వ్యాఖ్యానించిన చీఫ్ జస్టిస్ పై ఉద్దేశపూర్వకంగానే దాడికి పాల్పడ్డారని అన్నారు. సీనియర్ అడ్వకేట్ అయిన కిషోర్ ఆర్ఎస్ఎస్ ప్రోత్బలంతో సనాతన ధర్మాన్ని కి వత్తాసు పలకలేదని చీఫ్ జస్టిస్ పై ఈ ఘాతకానికి పూనుకున్నాడని తెలిపారు. దేశ న్యాయవ్యవస్థ చరిత్రలో ఏనాడు కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని అన్నారు కేవలం దళితుడైన గవాయి చీఫ్ జస్టిస్ గా ఉండటంతో వారిని అవమానించడం కోసమే ఈ చర్యకు ఒడిగట్టారని అన్నారు. గతంలో చీఫ్ జస్టిస్ మహారాష్ట్ర పర్యటనలో కనీస ప్రోటోకాల్ కూడా అధికారులు పాటించలేదని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ పై ఇలాంటి చర్యకు పాల్పడటం అంటే రాజ్యాంగం మీదనే దాడి చేయడమని పేర్కొన్నారు. మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చాక దళితులు, అభ్యుదయవాదులు, మైనార్టీలు, మేధావులపై దేశంలో దాడులు పెరిగిపోయాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడ్డ కిషోర్ ను బార్ కౌన్సిలింగ్ నుండి సస్పెండ్ చేయడమే కాదు తన లా డిగ్రీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరెక్క సంజయ్ మాట్లాడుతూ దేశంలో దళిత మేధావుల పైన మతం పేరుతో కులం పేరుతో దాడులకు పాల్పడితే సహించబోమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం అందరం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. చీఫ్ జస్టిస్ పై దాడి చేయడం అనైతిక చర్యా అని ఇలాంటి దాడులను అందరూ తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ జంగం కరుణాకర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోల్లెద్దు వినయ్ పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు మాల మహానాడు జేఏసీ జిల్లా కన్వీనర్ వీర్జాల వేణు బలరాం మాల మహనాడు జిల్లా నాయకులు బోయల అఖిల్ కెవిపిఎస్ జిల్లా నాయకులు దేవరకొండ గిరి,నందిపాటి సతీష్, సూర్యతేజ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర విజేత ఖమ్మం:-** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**



మహాకవి వాల్మీకి ఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని



తెలిపారు.

**అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి

## వాల్మీకి మహర్షి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

## ఏలూరు జిల్లాలో వాల్మీకి మహర్షి జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి

## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**అక్షరవిజేత., ఏలూరు:-** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ముఖ్యఅతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, మహర్షి వాల్మీకి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు**

కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా రాష్ట్రం అంతా ఘనంగా జరుపు కుంటున్నారని, రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాములు సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబవిలువలు





నుంచి పాలనా సూత్రాలు వరకు నేటితరం నుండి రాబోయే అన్నితరాలు వారికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం జన్మజన్మలు రుణపడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని, వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారని వాల్మీకి జీవిత చరిత్ర మనవందరికీ తెలియ చేస్తుందన్నారు.మహానీయులు వాల్మీకి జీవితాన్ని మనమంతా ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడిచి తమజీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలన్నారు. మొట్టమొదటి శ్లోకం మనకు అందించిన మహానీయుడు మనమహర్షి వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని అన్నారు. వేల సంవత్సరాలు క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని అన్నారు. కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర రావు, బిసి కార్పొరేషన్ ఇడి పుష్పలత, జిల్లా కలెక్టరేటు, బిసి కార్పొరేషన్, వివిధ శాఖలు ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

# క్రమశిక్షణ, సమయపాలనే విజయసోపానాలు



**అక్షర విజేత ఖమ్మం:-** క్రమశిక్షణ, సమయపాలన విజయసోపానాలని, పాటించిన ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలు సాధిస్తారని ఖమ్మం పోలీస్ అదనపు డిప్యూటీ కమిషనర్ బిరామానుజం అన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవైవేల రూపాయల చెక్కు మంగళవారం సాయంత్రం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి పండిట్ జయంత్ బాబు కు అందించారు.ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, విశ్రాంత పోలీస్ శాఖ ఉద్యోగి జివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

## వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపణ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందినట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. 8 మంది కాంగ్రెస్ ఎంపీలు 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో వైఫల్యం చెందారని స్పష్టం చేశారు. ట్రిపుల్ ఆర్ పనులు ముమ్మరంగా కొనసాగుతాయని చెప్పిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటల్లో వాస్తవం లేదని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటివరకు నార్తన్, సాధరన్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలేంటో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని ఆయన ఎద్దేవా చేశారు. ఉప్పల్ రింగ్ రోడ్డు పనులు ఆలస్యం కావడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకోకపోవడంతో ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణం నత్తనడకనగా సాగుతోందని తెలిపారు. దసరా పండుగకు ఈ ఫ్లైఓవర్ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పిన మంత్రి ఏ దసరాకు అందుబాటులకు తీసుకొస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలువగా త్వరగా పనులు చేస్తామని చెప్పడమే తప్ప పురోగతి లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న టీమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులు సైతం 10 శాతం మాత్రమే పూర్తి చేశారని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములోని హైదరాబాదులో నిర్మిస్తున్న ఆసుపత్రులతోపాటు వరంగల్లో నిర్మిస్తున్న ఆసుపత్రి పనులను 50% పూర్తిచేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగించగా అందులో కే అందులో కేవలం 10 నుండి 20 శాతం పనులు మాత్రమే పూర్తి చేశారని వెల్లడించారు. ప్రజల సౌకర్యార్థం పనులు పూర్తి చేయాల్సిన ప్రభుత్వం రెండేళ్లలో ఇలా నత్త నడిపిన పనులు చేసి ప్రజలకు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పనులు పూర్తి ప్రజాధనానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్టీసీని ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపణలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు సంస్థను ప్రైవేటు పరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ప్రైవేటు బస్సులను కొనుగోలు చేసి ఆయా సంస్థలకు కట్టబెట్టే యువసేనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు ఆర్టీసీ స్వయంగా తర్ఫీదునిచ్చి వారిని పర్మినెంట్ చేసి సంస్థను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తు న్నారని ధ్వజమెత్తారు. ఒకవైపు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి పురుషులకు మాత్రం టికెట్ ధరలు పెంచి ముక్కు పిండి డబ్బులు దోచుకుంటున్నారని ఆయన వెల్లడించారు. ఇదే విషయమై అక్టోబర్ 9వ తేదీన గ్రేటర్ హైదరాబాదులోని పలు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు బస్ భవన్ కు బయలుదేరి నిరసన కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా గ్రేటర్ లో ఉన్న ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు పార్టీ నాయకులు తదితరులు బస్సుల్లో ప్రయాణం చేసి బస్సు భవానికి చేరుకొని నిరసన తెలియజేస్తామన్నారు.

# ప్రజా పక్షపాతి కామ్రేడ్ దొడ్డ కృష్ణయ్య

## ఘనంగా జరిగిన దొడ్డ కృష్ణయ్య 32 వ వర్ధంతి







**అక్షర విజేత అన్నారుగూడెం:-** దొడ్డ కృష్ణయ్య నిత్యం ప్రజలతోనే ఉంటూ,కార్మిక, కర్షక,రైతు సమస్యలపై పోరాడుతూ ప్రజల ప్రజాపక్షపాతిగా మిగిలారని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు మంగళవారం అన్నారుగూడెంలో స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు అమరజీవి దొడ్డ కృష్ణయ్య 32వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దొడ్డ కృష్ణయ్య మరణించి 3 దశాబ్దాలు దాటిన నేటికీ ఇంత పెద్ద ఎత్తున ఆయన సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించడం అంటే నిజంగా ఆయన ప్రజల మనసుల్లో ఏ స్థాయిలో ఉండిపోయారో ఈ ప్రజలను చూస్తుంటేనే అర్థమవుతుందని నిజంగా ప్రజల మనిషికి మరణం ఉండదని, వారెప్పుడు అమరులేనని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ,దివంగత అమరజీవి దొడ్డ కృష్ణయ్య సోదరుడు దొడ్డ శ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్, పార్టీ జోనల్ సభ్యులు దిరిశాల దాసురావు,బద్దం కోటిరెడ్డి,కేతినేని చలపతి, పార్టీ సీనియర్ నాయకులు వజ్రాల రామిరెడ్డి,మువ్వ మురళీధర్ రావు,మాజీ ఎంపీటీసీలు రుద్రాక్ష బ్రహ్మం,ఆదూరి వెంకటేశ్వరరావు నాయకులు నాయుడు శ్రీనివాసరావు,జి వి ఆర్, మాజీ సర్పంచ్ లు కోసూరి వెంకట నరసింహారావు, జొన్నలగడ్డ కిరణ్ బాబు, మిగిలిన గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించండి

### పేర్ల నాగయ్య సి.పి.ఐ(ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. ఈరోజు మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసన తెలియజేసినారు. ఈ సందర్భంగా కామ్రేడ్ నాగయ్య మాట్లాడుతూ,భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఇది భారత రాజ్యాంగంపై మతోన్మాదులు చేసిన దాడిగా ఆయన పేర్కొన్నారు. హిందూ మతోన్మాద ఫాసిస్టు పాలకులు చివరకు అత్యున్నత న్యాయస్థానాలను కూడా టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి దాడులు తనపై ప్రభావం చూపబోవని సిజెఐ పేర్కొనడం హ ర్షనీయమని అన్నారు. ఇలాంటి దాడులు చేసిన వారిని, వారి వెనక ఉండి ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసినారు. ఇలాంటి దాడులను ప్రజలు ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ ) జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, నాయకులు చంద్రయ్య,రామయ్య,వీరమల్లు, వెంకన్న,దశరథ, సాయిలు తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష

### ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు

### పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిలో ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానాలి మరియు మరో ముగ్గురికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాంతెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురులి పట్టుబడినట్లు తెలిపారు. వారిని ఈరోజు కోర్టులో హాజరుపర్చగా ఒక్కరికి (01) రెండు రోజుల జైలు శిక్ష మరియు %=౦%.2000 జరిమానా, మరో లిముగ్గురికి కలిపి రూ.3,000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పి.వి రమణ తీర్పు వెల్లడించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు... పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు....

# మండల వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ సెక్రెటరీ బాబురావు భార్య నాగలక్ష్మి పరామర్శించిన మండల వైఎస్ఆర్సిపి నాయకులు...



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు గ్రామానికి చెందిన ముక్కుడుపల్లి నాగలక్ష్మి అనారోగ్యంతో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చిన నాగలక్ష్మి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులుదాటిశెట్టిరాజాఆదేశఅనుసారంగా..కోటనందూరు మండల వైయస్సార్సీపి ఎస్సీ సెల్ సెక్రెటరీ ముక్కుడుపల్లి బాబురావు భార్య నాగలక్ష్మి ని పరామర్శించినకోటనందూరు మండలం నాయకులు పరామర్శించి ఆమె భర్త బాబురావు కు ధైర్యాన్ని చెప్పి ఆయనకు ధైర్యాన్ని నింపారు. ఈమె భర్త ప్రస్తుతం మండల ఎస్సీ సెల్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. ఈమెను పరామర్శించిన వారిలో కోటనందూరు మండల అధ్యక్షులు శ్రీ లగుడు శ్రీనివాస్ , మండల వైస్ ఎంపీపీ రవణమ్మ కృష్ణ , మండల యూత్ కన్వీనర్ చింతకాయల చినబాబు , వాణిజ్య విభాగం అధ్యక్షులు వెలగా వెంకటకృష్ణాజి , కోటనందూరు గ్రామ సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు ,కోపరేటివ్ బ్యాంక్ మాజీ ప్రెసిడెంట్ శ్రీ గొర్ల రామచంద్ర రావు , గ్రామ వైస్ ప్రెసిడెంట్ ధార్ల సూరి చంద్ర ,వైసిపి సీనియర్ నాయకులు మల్ల సూర్యచంద్రరావు ,మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తోలం విజయరాజు ,సచివాలయం 2 మాజీ కన్వీనర్ కురందాస్ రాంబాబు జిల్లా అధ్యక్షులువేముల రాజబాబు . తాటిపాక సర్పంచ్ అభ్యర్థి సుర్ల రాజు, హై స్కూల్ మాజీ చైర్మన్ ఉల్లూరి కనకదుర్గ శ్రీను , కోటనందూరు గ్రామ యూత్ లీడర్ మల్ల రవికుమార్,వైసీపీ సీనియర్ నాయకులు వేగి శ్రీనివాసరావు ,వైసిపి సీనియర్ నాయకులు ఇజం కోదండ రాంబాబు ,దాడి శ్రీను . మండలంలో ఏవిధ పార్టీ నాయకులు యూత్ లీడర్స్ కన్వీనర్లు సీనియర్ లీడర్స్ అందరు కూడా హాజరయ్యాయి హాజరైనారు.

# తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు గా నీలా ఉమారాణి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు గా తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూర్యాపేట పట్టణానికి చెందిన నీల ఉమరాణి ని నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నీలా ఉమారాణి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి తనకు జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియామకం చేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. జాగృతి నిర్వహించే కార్యక్రమాలను ముందుండి నడిపించి విజయవంతం చేస్తానని చెప్పారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి జాగృతి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత బాధ్యత పెరుగుతుంది




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని కలెక్టర్ అన్నారు. ఆయా పబ్లిక్ అథారిటీలు వారి దగ్గర ఉన్న సమాచారాన్ని పౌరులు కోరితే ఇవ్వాలని ,ఏ పద్దతిలో సమాచారం కోరితే ఆ పద్దతిలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, ఎట్టి పరిస్థితులలో తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,డిఆర్డిఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డి.ఎఫ్.ఓ. సతీష్, జిల్లా,మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రధాన రహదారికి శాశ్వత పరిష్కారం చూపండి







### మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్

**అక్షర విజేత మహేశ్వరం :** ఒక వర్గం ఓట్లతో గెలిచినందుకు హిందువులపై వివక్ష చూపుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని ప్రసిద్ధిగాంచిన సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి గత నెల రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు రోడ్డు మార్గం పూర్తిగా మునిగిపోవడంతో భక్తులు ఆలయానికి వెళ్లే మార్గంలో అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుయాదవ్, స్థానిక బిజెపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధాన రహదారిని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం తర్వాత అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆలయంగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయం అని పేర్కొన్నారు మరి అలాంటి ఆలయానికి సరైనటువంటి ప్రధాన రహదారి లేకపోవడం...ఉన్న రహదారి కూడా భారీ వర్షాలకు మునిగిపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎండోమెంట్,ప్రభుత్వం,స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, హిందువుల సమస్యలు పట్టించుకోరా అని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా హిందూ ఆలయాల సమస్యలను పట్టించుకోవట్లేదని కేవలం ఒక వర్గం మెప్పుకోసం హిందువులపై వివక్ష చూపుతున్నారని ఆగ్రహించారు. వెంటనే ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని డబుల్ లైన్ రోడ్డుగా నూతనంగా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బిఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, ఓఆర్ఆర్ నుండి ఆలయం వరకు 100 ఫీట్ల రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హిందువులకు ఇచ్చిన హామీలు మర్చిపోతారు కానీ జల్పల్లి మున్సిపాలిటీ లో ఒక వర్గానికి ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని పనులు పూర్తి చేశారని మరి హిందువులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెరువులను నాడు సబితా ఇంద్రారెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలు చేశారని వాటిపై నేటికీ హైడ్రా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటే కార్ మధుమోహన్, మున్సిపాలిటీ బిజెపి



అధ్యక్షులు మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ , మాజీ ఫ్లోర్ లీడర్ శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు , బోధ యాదగిరి రెడ్డి, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు తలారి శ్రీను, శ్రీనివాస్ నాయక్, స్వామి గౌడ్, రవి నాయక్, శ్రీశైలం యాదవ్, మహేష్ బిజెపి, బీజేవైఎం, నాయకులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పరిపూర్ణ పోషకాహారం తీసుకోవాలి సి.డి.పి.ఓ. మమత



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం తాట్లవాయ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు గృహ సందర్శన, అనుబంధ ఆహార ప్రదర్శన కార్యక్రమం ద్వారా తల్లులకు ప్రత్యేక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సిడిపిఓ మమత హాజరై మాట్లాడుతూ స్థానికంగా దొరికే చిరుధాన్యాలు పప్పులు కూరగాయలు ఆకుకూరలు పండ్లు రోజువారి ఆహారంలో తీసుకోవాలని అనుబంధాహార ప్రాముఖ్యత గురించి తల్లులకు తెలియజేస్తూ, గ్రామంలో గర్భిణీ స్త్రీల గృహాలను సందర్శన ద్వారా వారు తీసుకునే జాగ్రత్తలు, ఆహారము, ఆరోగ్యము, బరువు, రక్తహీనత గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సువర్ణ అంగన్వాడి టీచర్లు సుజాత, చిట్టెమ్మ, విజయ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలతల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



**అక్షర విజేత మంత్రాలయం :** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ వ్రతాలు శ్రీ మఠం అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు సామూహిక సంకల్పం నిర్వహించారు. ఊంజల మండపంలో ప్రత్యేక పీఠంపై సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించి, అర్చకులు పంచామృతాభిషేకం, అర్చనలు వంటి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు సత్యనారాయణ వ్రత కథను వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సహాయ పీఆర్వో హొన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్,కుర్డి జయతీర్థ స్వామి,గురు, రమేష్, నరసింహ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా

### మున్సిపల్‌జి

### కమీషనర్ సిఏచ్.హన్మంత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి,డి.ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి, జానపాటి నాగయ్య ,ఎండీ .గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ఇండ్ల మనోజ్ ,యాదగిరి, అజీముద్దీన్, ఖదీర్, ఇతర సిబ్బంది

# మహిళలకు ఫ్రీ ఇచ్చి మగవారి నుంచి డబుల్ వసూలు

### పెంచిన బస్సు ఛార్జీలను వెంటనే తగ్గించాలి

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి ఎస్ ఆర్ టి సి ) బస్సు టికెట్ ధరలను పెంచి పేద ప్రజలు, విద్యార్థుల పై భారం వేస్తారా

### చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ ఛార్జీలు పెంచి సామాన్యుడిపై పెద్ద భారం మోపిందని ఆరోపించారు. ఒక్కో టికెట్‌పై సుమారు రూ. 10 పెంచి, నెలకు రూ. 500 నుంచి 600 రూపాయల అదనపు భారాన్ని సామాన్య ప్రజలపై వేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అన్ని రకాల ధరలను పెంచుతున్నారు. ఆర్టీసీ ఛార్జీలతో పాటు మొన్న వాహనాల రిజిస్ట్రేషన్ ఛార్జీలు, అంతకుముందు మద్యం ధరలు కూడా పెంచారు. ఈ విధంగా ఛార్జీలు పెంచి సామాన్యుల జీవితాన్ని నరకం చేస్తున్నారు,అని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ, ఒకవైపు మహిళలకు ఉచిత సౌకర్యం అంటూనే, మరోవైపు మగవారిపై బస్సు ఛార్జీలు పెంచి, రెండు భారాలను సమానం చేశారు. సామాన్య ప్రజలకు నిజమైన ఊరట దక్కాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందే,అని పెద్దోళ్ల ప్రభాకర్ పేర్కొన్నారు.

# స్ట్రాంగ్ రూము- ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్-జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్







**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల-జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు.

# ఆకులమైలారం సంతకాల సేకరణలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### రాజ్యాంగం, రిజర్వేషన్లపై బీజేపీ దాడి చేస్తోంది కెఎల్ఆర్







**అక్షరం విజేత మహేశ్వరం :** కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్న కొన్ని వర్గాల ఓట్లను బీజేపీ ఈసీ తొలగిస్తూ. కుట్రలకు పాల్పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆరోపించారు.ఇవాళ కందుకూరు మండలం ఆకులమైలారంలో ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్, హాజరయ్యారు ఈ సందర్భంగా కేంద్ర సర్కార్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజ్యాంగంపై దాడి చేయటం ఈసీతో కుమ్మక్కు అయి అర్హుల ఓట్లను తొలగిస్తున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కులం, మతం ఆధారంగా ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై శ్రీ రాహుల్ గాంధీ, ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నట్లు కేఎల్ఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో జల్ పల్లి మున్సిపాలిటీలో వేలాది దొంగఓట్లు నమోదు చేశారని కిచ్చెన్న ఆరోపించారు.అర్హుల ఓట్లు తొలగించినా.బయట వ్యక్తుల ఓట్లు నమోదు చేసినా. ఉద్యమించాలని మహేశ్వరం నియోజకవర్గం పిలుపునిచ్చారు.రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని అంతం చేయాలని బీజేపీ చూస్తుందని కేఎల్ఆర్, విమర్శించారు. ప్రతీ బూత్ స్థాయిలో వంద సంతకాలు పెట్టించి ఈసీకి నిరసన తెలపాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారు.

# గౌరవప్రదమైన స్థానంలో ఉన్నటువంటి సి జె ఐ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్



**అక్షర విజేత ములుగు ప్రతినిది:** దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజు, ఒక గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుతో న్యాయం ధర్మం వైపు నడుస్తున్నటువంటి వ్యక్తి సి జె ఐ గవాయ్ , అలాంటి గౌరవప్రదమైన వ్యక్తిపై దాడి చేయటం అనేది మా మనసును ఎంతో కలిచివేసింది. ఇలాంటి దాడులు బెదిరింపులు తమ మీద ఎలాంటి ప్రభావితం చెయ్యలేవని ధైర్యంగా ప్రకటించడం అనేది యావత్ భారతదేశం అంతా తలెత్తుకోవాల్సిన మాట.సి జె ఐ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని వారి వెనకున్న శక్తులని తగిన బుద్ధి చెప్పి భవిష్యత్తులో మళ్లీ ఎవరిపైన ఎలాంటిది పునరావతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి వారికి జ్యుడీషియల్ సేఫ్టీ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమని సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేసినారు.

# లక్ష్మీదేవిపేట మూడోసారి గౌడ సంఘం అధ్యక్షునిగా గట్టు శంకర్ గౌడ్





**అక్షర విజేత వెంకటాపూర్ (రామప్ప) :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గౌడ సంఘం అధ్యక్షునిగా గట్టు శంకర్ గౌడ్ మూడోసారిఎన్నికయ్యారు. మంగళవారం లక్ష్మీదేవి పేట గ్రామంలో నల్లగుంట, బూరుగుపేట, లక్ష్మీదేవి పేట గ్రామాలకు చెందిన గౌడ కులస్తుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. శంకర్ గౌడ్ వరుసగా మూడోసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మెరుగు మల్లయ్య,కార్యవర్గ సభ్యులు బుర్ర సదానందం,మామిండ్ల సంపత్,చిర్ర హరీష్,బుర్ర అశోక్,చిర్ర గణేష్,వీరగాని రమేష్,పెరుమండ్ల విక్రమ్,కొండ తిరుపతి, కారుపోతుల చిన్న రాజు,కొండశంకర్,జనగాంరవీందర్,కాగాని ఓదెలు తదితర సభ్యులు ఉన్నారు.

# విద్యార్థులు చదువు తో పాటు క్రీడాల్లో రాణించాలి

టీ ఎన్ జి ఓ ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్

కేజీకేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్









**అక్షర విజేత, ములుగు ప్రతినిది :** నేషనల్ స్థాయి లో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడిన పాలకుర్తి రేవంత్ గౌడ్ మరియు జూడో లో రానిస్తున్నా హార్దిక్ గౌడ్ లను కల్లు గీత కార్మిక సంఘంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం గౌడ విద్యార్థులు చదువు తో పాటు క్రీడాల్లో రాణించాలని టీఎన్‌ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. మంగళవారం రోజున సంఘం కార్యాలయం లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చైతన్య గౌడ్ మాట్లాడుతూ తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి రేవంత్ గౌడ్ నేషనల్ లో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడటం అలాగే ఏటూరునాగారం కు చెందిన మేరుగు హార్దిక్ గౌడ్ జూడో క్రీడాల్లో రానిస్తుండటం సంతోష కరమణి అన్నారు. సంఘం ఇటువంటి కార్యక్రమం చేయాడం అభినందనియమని అన్నారు. అనంతరం రేవంత్ గౌడ్. హార్దిక్ గౌడ్ లను ఆత్మీయ సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్. వసతి గృహాసంక్షేమ అధికారి పొన్నం మానస గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. పులి రమేష్ గౌడ్ .వత్సవాయి సారయ్య గౌడ్ కే.జి.కే.ఎస్. సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్.గునిగంటి శోభన్ గౌడ్. కునూరు అశోక్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్ గడ్డం రాజమౌళి గౌడ్ గండు సదయ్య గౌడ్. రాంబాబు గౌడ్. మెరుగు రఘు గౌడ్. పాలకుర్తి మధు గౌడ్ మునిగాల సురేష్ గౌడ్ తో బెల్లం కొండ నరేష్ గౌడ్ పాటు 50 మంది గీత కార్మికులు పాల్గొన్నారు..

## బరువు తగ్గాలని అనుకుంటున్నారా
# అయితే ఈ తప్పులు అస్సలు చేయొద్దు



నేటితరం మహిళల్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్య.. అధిక బరువు. దీనివెంటే.. కీళ్లనొప్పులు, గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలూ పలకరిస్తాయి. కాబట్టి, ఎలాగైనా బరువు తగ్గాల్సిందేనని కంకణం కట్టుకుంటారు. ఇక యువతులైతే నాజూగ్గా కనిపించేందుకు ప్రయత్నిస్తుంటారు. అలా.. 'బరువు'ను కంట్రోల్ చేసేందుకు 'స్ట్రిక్ట్ డైట్' పాటిస్తుంటారు. ప్రతిరోజూ రకరకాల వ్యాయామాలు చేస్తుంటారు. అయినా.. కొందరుమాత్రం బొద్దుగానే కనిపిస్తుంటారు. ఒళ్లు హూనమయ్యేలా వర్కవుట్స్ చేస్తున్నా.. నోరు కట్టేసుకుని హెల్తీ డైట్ పాటిస్తున్నా.. బరువెందుకు తగ్గడం లేదని బాధ పడుతుంటారు. అయితే, వారికి తెలియకుండానే చేసే కొన్ని తప్పులు.. బరువు తగ్గకుండా చేస్తాయని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. వాటిని గుర్తించి, పునరావృతం కాకుండా చూసుకుంటే.. 'బరువు'ను నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచిస్తున్నారు. బరువు తగ్గేందుకు భారీ వ్యాయామాలు చేయవద్దనీ, అలా చేయడం వల్ల కండరాలు మరింత బలాన్ని పొందుతాయని చెబుతున్నారు.

# ప్రతీకారమే కాంగ్రెస్ రాజకీయం



కక్ష, కార్పణ్యాలు చొరబడితే పగ, ప్రతీకారాలతో రాజకీయాలు రగిలిపోతాయని నడుస్తున్న చరిత్ర చెప్తున్నది. అధికారమిచ్చిన ప్రజల కోసం కాకుండా పాలానా కాలమంతా కేసులు, జైళ్లు, ప్రతీకారంపైనే దృష్టిసారించిన రాజ్యాలేవీ నాటి నుంచి నేటి వరకూ మనుగడ సాగించిన దాఖలాలు చరిత్రలో లేవు. రాజ్యాలు మారినా, రాజులు పోయినా నాటి రాజకీయాలే నడుస్తుండటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా పరిణమిస్తున్నది. ఇవాళ రాజకీయ పార్టీలు చట్టాలను దుర్వినియోగం చేస్తూ తమ రాజకీయ శత్రువులపై వాటిని ప్రయోగించడం దేశ రాజకీయాల్లో సాధారణ విషయంగా మారడం రాజ్యాంగానికి ప్రమాదకరం. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని పోలీసులు, పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌లు, మంచి బువ్వ కోసం హాస్టళ్ల విద్యార్థులు, రైతుబంధు, రుణమాఫీ కోసం రైతన్నలు, వేతనాల కోసం ఆశావర్కర్లు, ఆటోడ్రైవర్లు, హైడ్రా, మూసీ బాధితులు, లగచర్ల, దిలావర్‌పూర్ రైతాంగం.. ఇలా చెప్పుకొంటూపోతే కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని వర్గమే లేదు. నిరసన తెలపని బాధితులూ లేరు. తెలంగాణలో ప్రజాపాలన కాస్త ప్రతీకార పాలనగా మారిందన్నది సుస్పష్టం. అధికారమే శాశ్వతమని, సింహాసనం తమ సొంతమని భావిస్తూ కాంగ్రెస్ సర్కారు, ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న ఆవేశపూరిత, ప్రతీకారేచ్ఛ నిర్ణయాలపై తెలంగాణ సమాజం లోతుగా అధ్యయనం చేస్తున్నది. అసాధ్యమనుకున్న స్వరాష్ట్రం కలను సుసాధ్యం చేసిన తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం కేసీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై, నాయకత్వంపై సాగుతున్న కుట్ర కోణం అంతా ఇంతా కాదు. బీఆర్ఎస్ అనే మొక్కనే మొలవనివ్వనని బహిరంగంగా తన కసిని, కోపాన్ని వెళ్లగక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీకారేచ్ఛతో రగిలిపోతూ పాలన కంటే కేసులపైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. 14 ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి, పదేండ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన కేసీఆర్‌ను కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టాలన్నది ముఖ్యమంత్రి ఉవాచ అని స్పష్టమవుతున్నది. అంతెందుకు తన పేరు ఉచ్చరించలేదనే కారణంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను జైల్లో పెట్టి వికృతానందం పొందిన రేవంత్ ఆటిట్యూడ్‌ను ఇవాళ తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తున్నది. కేసీఆర్‌పై రేవంత్ ప్రతీకారం వెనుక ఓటుకు నోటు కేసు ఉన్నదనే విషయం స్పష్టంగా తెలుస్తున్నది. కొత్తగా తెచ్చుకున్న రాష్ట్రాన్ని, ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రల్లో భాగంగా చంద్రబాబుతో చేతులు కలిపి అడ్డంగా దొరకడంతో నాటి ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకున్నది. ఆ కారణంగానే ఇప్పుడు కేసీఆర్‌ను జైల్లో వేయాలని రేవంత్ ఉబలాటపడుతున్నారు. అందులో భాగంగానే కాళేశ్వరం కమిషన్, విద్యుత్ కొనుగోళ్ల నివేదిక తదితర అంశాల ఆధారంగా చర్యలుంటాయని లీకులిస్తున్నారు. కాళేశ్వరంతో తెలంగాణ ఎలా సస్యశ్యామలమైనదో ప్రపంచానికి తెలుసు. కారుచీకట్లో ఉన్న తెలంగాణను కరెంట్ వెలుగులతో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా మార్చిన ఘనత కూడా కేసీఆర్‌దే. ఈ రాష్ట్ర రైతాంగానికి పొలం నిండా నీళ్లు.. కల్లం నిండా కరెంట్ ఇచ్చిన పాపానికి కేసీఆర్‌ను జైల్లో వేయాలని రేవంత్ ఆరాటపడుతున్నట్టు తాజా క్యాబినెట్ భేటీతో రూఢీ అయింది. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇంటిపై డ్రోన్లు ఎగురవేసి, ఆయన ప్రైవసీకి భంగం కలిగించి, కుట్రకు పాల్పడిన రేవంత్‌పై నాటి సర్కారు చర్యలు తీసుకుంది. దాన్ని మనసులో పెట్టుకున్న ఆయన ప్రతీకారంతో అధికారంలోకి రాకముందే కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తానని, జైలులో డబుల్ బెడ్రూం కట్టిస్తానని పదే పదే చెప్పారు. రేవంత్ మాటలను బట్టి ఆయన గమనం ఎటుపోతున్నదో అవగతమవుతున్నది. అందుకోసమే ఈ- కార్ రేసింగ్, ఇతరత్రా అంశాలను కేటీఆర్ చుట్టూ తిప్పుతున్నారు. ఏడాదిలోనే కేటీఆర్‌పై 10 కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సంబంధం లేని కేసుల్లో ఇరికించి జైలుకు పంపించాలన్నది రేవంత్ కుట్రగా అందరికీ తెలుస్తున్నది. ఇక ఎలాంటి ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావును ఇరికించి, జైలుపాలు చేయాలని రేవంత్ ఉవ్విళ్లూరుతున్నారు. బీఆర్ఎస్, కేసీఆర్‌ను రాజకీయంగా ఖతం చేసేందుకు రెండు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ చేయని ప్రయత్నమే లేదు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను కూకటివేళ్లతో పెకిలించే వ్యూహంతోనే రేవంత్ పాలన సాగుతున్నది. కేసీఆర్, కేటీఆర్‌ను అరెస్ట్ చేసి కట్టడి చేయడం ఎట్లనో ఇటీవల క్యాబినెట్‌లో భేటీలో మంత్రివర్గ సభ్యులకు సీఎం రేవంత్ హితబోధ చేసిన తీరు, త్వరలో పొలిటికల్ బాంబులు పేలుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదేపదే పునరుద్ఘాటిస్తున్న వైనం, కోమటిరెడ్డి సహా మిగతా మంత్రులు వంతపాడుతుండటం మనం చూస్తూనే ఉన్నాం. ప్రజల్లోంచి పుట్టిన ఉద్యమ పార్టీని కేసులతో, జైళ్లతో బెదిరించగలరా? జన బాహుళ్యం నుంచి వచ్చే నిరసనలను చవిచూడగలరా? ఏడాదిలోనే నూరు శాతం వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కారు ప్రతీ వర్గం నుంచి ఆందోళనలను ఎదుర్కొంటున్నది. ప్రజల కోసం, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించాల్సింది పోయి ఇవాళ ప్రతిపక్ష పార్టీని ఖతం చేయాలన్న దురుద్దేశంతో ముందుకు పోతున్నది. ఈ వైఖరి రేవంత్ సర్కార్‌కు పెనుశాపంలా మారు తుంది. అరచేతిని అడ్డుపెట్టుకొని సూర్యకాంతిని ఎవరూ ఆపలేరనే నగ్నసత్యాన్ని పాలకులు గ్రహించాలి. అలాగే ఉద్యమ దివిటీలను ముట్టుకుంటే మరో ఉప్పెన వస్తుందని తెలుసుకుని మసులుకుంటే మంచిది.

# భోజనం చేసిన వెంటనే సోంపు తింటే ఇన్ని ప్రయోజనాలా తెలిస్తే వెంటనే మొదలు పెడతారు



భోజనం చేసిన అనంతరం చాలా మంది రకరకాల ఆహారాలను తింటుంటారు. లేదా జ్యూస్‌లు, ఇతర డ్రింక్స్‌ను సేవిస్తుంటారు. భోజనం చేశాక కొందరు టీ, కాఫీ తాగుతారు. అయితే వాస్తవానికి భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుండాలి. మన పెద్దలు భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలే వారు. అందుకనే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. కానీ మనం అలా చేయడం లేదు. దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. మనకు కలిగే అనారోగ్య సమస్యలను నయం చేయడంలో సోంపు గింజలు ఎంతగానో పనిచేస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను గుప్పెడు తీసుకుని నమిలితే ఎన్నో లాభాలను పొందవచ్చు.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

సోంపు గింజల్లో అనేక పోషకాలు ఉంటాయి. పోషకాలకు వీటిని గనిగా చెప్పవచ్చు. ఈ గింజల్లో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ గింజలను తింటే మనకు పోషణ లభిస్తుంది. ఈ పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ గింజల్లో అనెథోల్ ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, అసిడిటీ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### నోటి దుర్వాసన తగ్గుతుంది..

సోంపు గింజల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ గింజలను నోట్లో వేసుకుని నమిలితే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోరు శుభ్రమవుతుంది. నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. కనుకనే భోజనం చేసిన అనంతరం నోరు శుభ్రంగా ఉండేందుకు మన పెద్దలు అప్పట్లో సోంపు గింజలను నమిలే వారు. అలాగే ఈ గింజలను నమిలితే ఫైబర్, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండు కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్న వారు భోజనం చేసిన అనంతరం రోజూ సోంపును తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

### బీపీ కంట్రోల్ అవుతుంది..

సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఈ గింజల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. కాబట్టి భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే ఈ గింజల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారికి సోంపు గింజలు ఒక వరమనే చెప్పవచ్చు. వీటిని రోజూ తింటుంటే బీపీని కంట్రోల్ చేయవచ్చు. ఇలా భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నమలడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# వర్చువల్ భ్రాంతి వాస్తవానికి అశాంతి

లైక్‌లే నిజాలు అనుకుంటున్నారా? కామెంట్లే కొలమానాలుగా భావిస్తున్నారా? రోజుకో డీపీ మార్చుకుంటూ%% వర్చువల్ ఇమేజ్‌ను పెంచుకుంటూ పోతున్నారా? ఇలాంటి లక్షణాలు ఉన్నాయంటే.. మీరు బిల్డప్ బుల్లెమ్మలే! డిజిటల్ చట్రంలో ఇరుక్కుపోతే ఎప్పుడో ఫేక్ అయిపోతారు జాగ్రత్త!! ఈ తరం యువతీయువకుల్లో ఈ ఫేక్ ఐడెంటిటీ భావన వారికి తెలియకుండానే ముదిరిపోతున్నదట! లేనివి ఉన్నట్టుగా ఊహించుకుంటూ, తమ వాస్తవ పరిస్థితిని అసహ్యించుకునే స్థాయికి వెళ్లిపోతున్నారట. వర్చువల్ లైఫ్, రియల్ లైఫ్‌ను బ్యాలెన్స్ చేయలేక మనోవ్యథకు గురవుతున్నారట!! శ్రావ్య కాస్త బొద్దుగా ఉంటుంది. ముద్దుగానే ఉంటుంది. కానీ, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లో మాత్రం స్లిమ్‌గా, హాట్‌గా కనిపించే పిక్‌లు పెడుతుంది. వాటికొచ్చే లైక్‌లు, కామెంట్లు చూసుకొని మురిసిపోతుంది. వర్చువల్ ఇమేజ్ కోసం సోషల్ మీడియాలో తెగ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, నిజమేంటో ఆమెకు తెలుసు. ఆ నిజం ఆమెను ఒత్తిడికి గురిచేస్తున్నది!! విశాల్ మధ్యతరగతి అబ్బాయి. ఒకరోజు ఫ్రెండ్ బైక్ మీద ట్కస్టైల్‌గా రేబాన్ కళ్లజోడు పెట్టుకుని తీసుకున్న సెల్ఫీ ప్రొఫైల్ పిక్‌గా పెట్టాడు. ఏఐ ఎడిటింగ్స్‌తో సాదాసీదా బాడీకి ఫిట్‌నెస్ కూడా అద్దాడు. హీరోలా కనిపించేసరికి విపరీతంగా లైక్‌లు వచ్చిపడ్డాయి. అమాంతంగా వచ్చిన స్టార్‌డమ్‌ను ఎంజాయ్ చేయాలనుకున్నాడు. ఫ్రెండ్స్‌తో షాపింగ్ మాల్స్ చుట్టేస్తూ, కారులో విహరిస్తూ.. దిగిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తూ పోయాడు. ఫాలోవర్లూ పెరిగారు. కానీ, అతను పెట్టుకున్న కళ్లజోడు, తిరుగుతున్న కారు.. ఇవేవీ తనవి కావు. కానీ, సోషల్ మీడియాలో చూసేవారంతా విశాల్ రేంజ్ వేరని ఫిక్సయ్యారు. అంతేకాదు, తనని కూడా అలా ఫిక్సయ్యేలా భ్రమ కల్పించారు. కానీ, విశాల్ మనసులో ఏదో ఒక మూల తెలియని అశాంతి. దీంతో తను ఇష్టంగా తొక్కే సైకిల్‌తో సెల్ఫీ తీసుకోలేని పరిస్థితికి వచ్చేశాడు. వర్చువల్ ప్రపంచంలో విహరిస్తున్న యువతీయువకులు కూడా అచ్చం శ్రావ్య, విశాల్ లాగానే ప్రవర్తిస్తున్నారు. ఫేక్ ఐడెంటిటీని మాస్క్‌లా తగిలించుకొని సోషల్ దునియాను దున్నేస్తున్నామని భావిస్తున్నారు. ముఖ్యంగా యువతులు ఈ డిజిటల్ అట్రాక్షన్స్‌కు ఎక్కువగా గురవుతున్నారని పలు సర్వేలు హెచ్చరిస్తున్నాయి. తమను తాము ఓ బ్రాండ్‌గా ప్రాజెక్ట్ చేసుకోవాలనే తపనే.. చాలామంది అమ్మాయిలను సోషల్ లైఫ్‌కు దగ్గర చేస్తున్నదని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవ ప్రపంచంలో ఒకలా, సోషల్ మీడియాలో మరొకలా వ్యవహరిస్తూ.. ఒక్కరిలోనే ఇద్దరు ఉంటున్నారు. మీలోనూ ఆ ఇద్దరు ఉన్నారా? సోషల్ మీడియాలో ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలని చాలామంది ఆరాటం. బయట ఎలా ఉన్నా.. ఎఫ్‌బీ, ఇన్‌స్టాల్లో ఆదర్శభావాలను వల్లిస్తుంటారు. ఎక్కడో బ్రౌజింగ్‌లో కనిపించిన కొటేషన్లను స్టేటస్‌గా పెట్టేసి గొప్పగా ఫీలవుతారు. దాన్ని ఎంతమంది చూశారు, ఎవరెలా రెస్పాండ్ అయ్యారు అని తరచూ చెక్ చేసుకుంటూ ఉంటారు. నాలుగు లైక్‌లు రాగానే నెట్టింట్లో అందరూ తమనే ఫాలో అవుతున్నారని ఊహించుకుంటారు. కానీ నిజ జీవితానికి వచ్చేసరికి ఆ కొటేషన్‌లో చెప్పిన ఆదర్శభావాలు పాటిస్తున్నామా అన్న ప్రశ్న ఉదయించగానే మానసిక సంఘర్షణకు గురవుతున్నారు. ఈ క్రమంలో డిజిటల్ ప్రపంచంలో సంపాదించుకున్న డమ్మీ ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటారు కానీ, తమ రియల్ లైఫ్‌ను అంగీకరించలేరు.

### పరిధి దాటొద్దు

వాస్తవ ప్రపంచంలో అయినా.. సోషల్ వరల్డ్ లో అయినా.. స్థిమితంగా ఉండటం అవసరం. పదే పదే డీపీ మార్చేయడం, అదేపనిగా స్టేటస్ చెక్ చేయడం.. లాంటి వైఖరులు సోషల్‌లైఫ్‌లో మీరు స్థిరంగా లేరన్న దానికి సంకేతంగా భావించాలి. ఎవరిదో బెంజి కారు పార్క్ చేసి ఉంటే సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుంటారు కొందరు. దానికొచ్చే లైక్‌లు, కామెంట్లతో ఎంజాయ్ చేస్తారు. ఈ ఆర్భాటం మీ జీవితాన్ని అగాథంలోకి నెట్టే ప్రమాదం ఉంది. లేనిది ఉన్నట్టుగా చూపించాలనుకోవడం ప్రమాదకరం. వర్చువల్ లైఫ్‌ను ఆస్వాదించడం మొదలైతే.. వాస్తవ జీవితంలోకి రావడానికి ధైర్యం సరిపోదు. ఎందుకంటే.. రకరకరాల ఫిల్టర్లు, కెమెరా ఆప్షన్లు వాడి మీ అసలు ముఖాన్ని చెరిపేశారు. మీ ఫాలోవర్లు మీ వాస్తవ రూపం చూడాలనుకుంటే మీరెలా స్పందిస్తారు? ఆ పరిస్థితే వస్తే ఫేస్ చేయగలరా? ఆ ఒత్తిడిని తట్టుకోగలరా? మీరో బ్రాండ్ అవ్వడం అంటే.. మీదైన ప్రత్యేకతను చాటుకోవాలి. అంతేకానీ, అరువు తెచ్చుకున్న అందాలను అద్దుకొని మురిసిపోవడం కాదు! మీకున్న టాలెంట్‌తో సోషల్ వేదికల్లో పరిచయమవ్వండి. నిజాయతీగా ప్రయత్నిస్తే ఎప్పటికైనా మీరు ఆశించిన సెలెబ్రిటీ హోదా దక్కుతుంది. మరో మాట పనివేళల్లో, ఆఫీస్ కంప్యూటర్స్‌లో సోషల్ మీడియా సర్వీసులను యాక్సెస్ చేయొద్దు. సామాజిక మాధ్యమాల్లో లైక్‌లే పరమావధిగా ఏది పడితే అది షేర్ చేయొద్దు. ఓ పరిధి మేరకే విషయాలను పంచుకోవాలన్న విషయాన్ని గ్రహించాలి. వర్చువల్‌లో ధరించిన ఫేక్ ముసుగు.. రియల్ వరల్డ్‌లో మీ ఇమేజ్‌ని అమాంతం నేలకు దించేస్తుందని మర్చిపోవద్దు.

### ఎడిటింగ్ మాయ కొంత

సోషల్ మీడియా మయసభను మించిన మాయా ప్రపంచం! కృత్రిమ మేధకు దత్త సంతతిలా పుట్టుకొచ్చిన ఎడిటింగ్ ఫీచర్లు అస్త్రాలుగా చాలామంది రకరకాల గిమ్మిక్కులు చేస్తున్నారు. ఫేక్ పోస్టింగులు పెడుతున్నారు. లావుగా ఉన్నవాళ్లు మెరుపుతీగలా కనిపించేలా మాయ చేస్తున్నారు. బానపొట్టతో ఉన్న పురుషుడి ఫొటో ఏఐ సాయంతో సిక్స్‌ప్యాక్‌లోకి మారిపోతున్నది. వీటిని ఫాలో అయ్యేవారు ఆ క్షణం మురిసిపోయి లైక్ కొట్టి ఊరుకుంటారు.



అక్కడితో వాళ్ల పాత్ర ముగిసిపోతుంది. ఆ లైక్‌ల ప్రభావంతో ఇమేజ్ చట్రంలో ఇరుక్కుపోతున్నారు కొందరు. అయితే ఈ ఫేక్ ఎన్నోరోజులు నిలబడదు. సోషల్ మీడియా అకౌంట్‌లో ఉన్న మీరు.. అసలైన మీరు కాదని ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ, ఏదో ఒకరోజు.. 'అది నేను కాదు!' అన్న నిజాన్ని మీరు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు మనసు, మెదడూ రెండూ ప్రశ్నిస్తాయి. మీరు 'ఒక్కరా? ఇద్దరా?', 'నీ నిజ స్వరూపం ఏది?' అని. అప్పటికైనా వాస్తవం గుర్తించగలిగితే ఫర్వాలేదు. ఇంకా భ్రమల్లోనే ఉంటామంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకున్నట్టే!

# అమ్మాయీ ఈ రెక్కలున్నాయా..?!



మహిళంటే ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. ఇవన్నీ పాత ముచ్చట్లు! నేటి మహిళ అంటే ఓ గేమ్‌చేంజర్. పాలసీ డిసైడర్. అమ్మగా లాలించడమూ తెలుసు.. అమ్మోరులా చెండాడటమూ తెలుసు! ఆమె సమర్థతకు అధికారం తోడైతే.. అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని నిరూపిస్తున్న వారెందరో! అటువంటి మహిళామూర్తులకు 'జిందగీ' తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజారక్షణ విభాగంలో పనిచేసిన కొందరి విజయ వీరగాథలు మీకోసం. గువ్వలా ఎగరాలనీ నింగిని తాకాలనీ ఆశపడే ఆడపిల్లలెందరో. చదువులో ర్యాంకులు, కళాశాలలో పట్టాలు మొట్టమొదట ఒడిసి పట్టేదీ వాళ్లే. ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్వలేని విద్య లేదని కవీంద్రులు చెప్పిన మాట అక్షర సత్యమే. అయితే జీవితం అన్నిటినీ ముద్దుగా నేర్పదు. పడేశాకే పరుగెలా పెట్టాలో చెబుతుంది. చిన్ననాటి ఆ విషయాన్ని పెద్దయ్యాక కూడా గుర్తుంచుకోవాలి. మనకెదురయ్యే సవాళ్లను ఒడుపుగా అధిగమించడం తెలుసుకోవాలి. విద్యాలయం బయటికొచ్చాక కావాల్సిన నైపుణ్యాలు వేరు. అవే బతుకు పోటీలో ర్యాంకుల్ని కట్టబెడతాయి. ఆకాశపుటంచులు అందుకొనేందుకు రెక్కలవుతాయి. ఎదగాలన్న కోరిక ఉన్న ఆడపిల్లగా, మరి మీకున్నాయా ఆ రెక్కలు!

### ధైర్యమే ఆభరణం

ఉద్యోగం, వ్యాపారం మనం ఎంచుకున్న వృత్తి ఏదైనా సరే పని చేసేటప్పుడు కాన్ఫిడెంట్‌గా కనిపించడం చాలా ముఖ్యం. అప్పుడే ఎదుటివారు మనల్ని నమ్మగలుగుతారు. మనం ఎంత సమర్థులమైనా సరే, అది మన మాటలో, హావభావాల్లో సుస్పష్టంగా కనిపించకపోతే మనం ఆ పనిలో విజయాన్ని సాధించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఆఫీసుల్లో పెద్ద ప్రాజెక్టులు, వ్యాపారాల్లో పెద్దమొత్తంలో సొమ్ములు మనచేతిలో పెట్టాలంటే మనం అందుకు తగ్గ మనిషిలా అనిపించాలి, అలాగే కనిపించాలి. అందుకు ముందుగా మనల్ని మనం నమ్మడం ముఖ్యం. మన సమర్థతకు మనమే కొన్ని పరీక్షలు పెట్టుకుంటూ వాటిని దాటుతూ వెళితే మన మీద మనకు భరోసా వస్తుంది. ఎన్ని పరీక్షలు ఎదుర్కొంటే అంత గట్టిపడతాం. అదే మనల్ని మరోమెట్టు ఎక్కేలా చేస్తుంది. అందుకే గడపదాటే ముందు తప్పనిసరిగా ధరించాల్సిన ఆభరణాల్లో ధైర్యాన్నీ చేర్చుకోవాలి.

### సామర్థ్యాలు పెంచుకోండి

పుస్తకం చదవాలంటే ముందు మనం అక్షరం నేర్వాలి. అలాగే వృత్తిలో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇంగ్లిష్ అవసరం అయినచోట దాన్ని స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగేలా సాధన చేయాలి. దానిమీద పట్టు సాధించాలి. మనమేంటో ఎదుటివాళ్లకు తెలియజేసేది మన మాటే. అందులో తడబడ్డామంటే ఎంత సబ్జెక్ట్ ఉన్నా అవతలి మనుషులకు అది తెలిసే అవకాశం లేదు. అలాగే చదువు పూర్తయ్యాక ఆఫీసులో పనిచేయడానికి కొన్ని కంప్యూటర్ లాంగ్వేజ్‌లు అవసరం అవుతాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వాటిని ప్రాక్టికల్ పద్ధతిలో పూర్తిచేసి బయటికి వస్తే సులభంగా ఉద్యోగ వ్యాపారాల్లో రాణించవచ్చు. అక్కడి యుద్ధానికి ఇవే ప్రధానమైన ఆయుధాలు మరి!

### మార్పునకు సిద్ధంగా

ఎవరైనా కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రావడానికి అంతగా ఇష్టపడరు. కానీ దాన్నుంచి బయటపడి కాస్త రిస్క్ తీసుకోగలిగిన వాళ్లే విజయం సాధించిన వాళ్లలో ముందు ఉంటారన్నది తిరుగులేని నిజం. ఆడపిల్లలమంటూ అనవసరమైన అడ్డుగోడలు పెట్టుకోకుండా, కాస్త ముందుకువచ్చి పనుల్లో భాగస్వాముల కాగలిగితే ముఖ్యమైన వ్యక్తులుగా మీకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. మనకు చేతగాని విషయాన్ని చూసి నేర్చుకోవడం, చేతనైన పనిని చొరవగా తీసుకోవడం రెండూ ఇక్కడ ముఖ్యమే. అలా కాకుండా, మనకు తెలిసిన పనిని కాస్త అలవాటైన చోటే ఉండి చేయాలనుకుంటే మనల్ని మనం ఎదుగుదలకు దూరం చేసుకున్నట్టే. ఇప్పుడు మీరు కూర్చున్న చోటు కూడా అంతకుముందు మీకు కొత్తదే అన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

### గాసిప్ ఓ నెగెటివ్

గాసిపింగ్ అన్నది ఓ నెగెటివ్ వైబ్రేషన్ అంటాడు 'గుడ్ వైబ్స్' పుస్తక రచయిత వెక్స్ కింగ్. ఒక మనిషిని చూస్తే లేదా వాళ్ల చుట్టుపక్కల ఉంటే ఎలాంటి అనుభూతి కలుగుతుంది అనేదే వైబ్ అన్నమాట. అక్కడ మంచి వైబ్ ఉంది బ్రో అని కొన్ని ప్రదేశాల గురించి చెప్పినా అదే అర్థం. మనం తినే ఆహారానికీ, మన ఆలోచనలకూ కూడా ఈ వైబ్ ఉంటుందంటాడు రచయిత. అందులో, గాసిప్.. అంటే ఒకరి గురించి లేనిపోనివి మాట్లాడుతూ ఉండటం, ప్రచారం చేయడంలాంటివి బ్యాడ్ వైబ్ లేదా నెగెటివ్ వైబ్ కిందికి వస్తుందంటాడు. నిజంగానే కూడా గాసిపింగ్ చేయడం అన్నది అస్సలు మంచి విషయం కాదు. వ్యక్తుల పరోక్షంలో వారి గురించి మాట్లాడటం ఆఫీసుల్లో ఒక్కొక్కసారి మనకు ఇబ్బందుల్నీ తెచ్చిపెట్టే అవకాశం ఉంది. నలుగురిలో మెదిలేటప్పుడు హుందాగా మన పని మనం చేసుకుపోవడమే తప్ప ఇలాంటి ప్రచారాల్లో తలదూర్చకపోవడమే మంచిది. ఒకవేళ అలాంటి సందర్భం ఎదురైనా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. మన పై అధికారి లేదా సహచరులు మనల్ని ఇబ్బంది పెట్టేలా మాట్లాడితే నేరుగా వారితోనే దాన్ని చర్చించండి. అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో కనుక్కొనే ప్రయత్నం చేయండి. మీ అభిప్రాయమూ చెప్పండి. అలా కాకుండా మీ ఫీలింగ్స్ ఇతరులతో పంచుకుంటే అది వక్రమార్గంలో వారికి చేరి, అపార్థం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది.

## ఈ చిట్కాలను పాటిస్తే.. ఎంతటి గార పట్టిన దంతాలు అయినా తెల్లగా మారాల్సిందే..!

దంతాలు తెల్లగా మెరిసిపోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ కొందరికి దురదృష్టవశాత్తూ చిన్నతనం నుంచే ఫ్లోరోసిస్ సమస్య ఉంటుంది. కొందరికి మాత్రం సరిగ్గా దంతాలను తోమకపోవడం వల్ల, పలు ఇతర కారణాల వల్ల దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. అయితే నిత్యం పలు చిట్కాలను పాటించడం ద్వారా ఎంతటి పసుపు రంగులో ఉండే దంతాలను అయినా సరే తెల్లగా మార్చుకోవచ్చు. తెల్లగా ఉండే దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు, నలుగురిలోనూ ఎలాంటి జంకు లేకుండా నవ్వేలా చేస్తాయి. దంతాలు తెల్లగా మారాలంటే పాటించాల్సిన ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆయిల్ పుల్లింగ్..

పూర్వకాలంలో మన పెద్దలు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఈ పద్ధతిని ఎవరూ పాటించడం లేదు. కానీ దంతాలు, నోరు, చిగుళ్ల ఆరోగ్యానికి ఆయిల్ పుల్లింగ్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో అణువణువూ ఆ నూనెను తిప్పుతూ పుక్కిలించాలి. ఈ విధంగా రోజూ చేయాలి. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను, క్రిములను తొలగిస్తాయి. దీంతో నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తొలగిపోతుంది. అలాగే దంతాలపై పేరుకుపోయి ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. చిగుళ్లు కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

### బేకింగ్ సోడా, నిమ్మరసం..


బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవాలి. ఇది సహజసిద్ధమైన పేస్ట్‌లా పనిచేస్తుంది. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. దంతాలపై ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారుతాయి. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను ఉపయోగించి కూడా దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. ఇందుకు గాను మార్కెట్‌లో లభించే యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడాలి. మనం కర్రను మండించగా వచ్చే బొగ్గును వాడకూడదు. మార్కెట్‌లో మనకు ప్రత్యేకంగా యాక్టివేటెడ్ చార్ కోల్ లభిస్తుంది. దీన్ని పొడిలా చేసి నీటితో కలిపి పేస్ట్‌లా చేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే దంతాలు తెల్లగా మారుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది.

### పసుపు, ఉప్పు, ఆవనూనె..



పసుపు, ఉప్పు, ఆవనూనెలను సమాన బాగాల్లో తీసుకుని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవచ్చు. ఈ మిశ్రమంలో శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోటి దుర్వాసన నుంచి విముక్తిని అందిస్తాయి. దంతాలపై ఉండే పాచి, గారను తొలగించి దంతాలు తెల్లగా మారేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని ఉపయోగించాక శుభ్రంగా నోటిని కడుక్కోవాలి. లోపలికి మింగకూడదు. అలాగే దంతాలను తెల్లగా చేయడంలో స్ట్రాబెర్రీ, బేకింగ్ సోడా మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. ఒక స్ట్రాబెర్రీని బాగా నలిపి పేస్ట్‌లా చేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి కలపాలి. ఈ మిశ్రమంతో దంతాలను తోముతూ ఉంటే కొద్ది రోజుల్లోనే దంతాలు తెల్లగా మారుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. నోరు, చిగుళ్లు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

# సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరఫున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. 'బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే' అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. 'ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి' అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

# తెలంగాణ గెలువాలె.. మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్‌స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్‌స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్బోధించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పే దింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.

## వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే



### అమెరికా కొత్త నిబంధన

అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్‌ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్‌ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

## ఉద్యోగ కల్పనలో దూసుకుపోతున్న ఎలక్ట్రానిక్స్ వచ్చే మూడేండ్లలో కోటి ఉద్యోగాలు



ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్-టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.

**ఇంకా చదవల్సిన వార్తలు**

**రిలయన్స్ చేతికి కార్కినోస్**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన ఆర్ఎస్‌బీవీఎల్ ..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా కార్కినోస్‌ను కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ రూ.375 కోట్లు. జూలై 24, 2020లో ప్రారంభమైన కార్కినోస్..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవల్లో భాగంగా రోగ నిర్ధారణ, నిర్వహణ, అలాగే క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే టెక్నాలజీ సేవలను అందిస్తున్నది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ టర్నోవర్ రూ.22 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 60 ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని వైద్య సేవలు అందిస్తున్నది.

## ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య




దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు. గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు తేల్చేసిన టీం లీజ్



వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తులను తయారు చేయాలని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేదించాలని వచ్చే ఐదేండ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం ఐదు రెట్లు తప్పనిసరిగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. తద్వారా 400 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తుల తయారీకి గల గ్యాప్ భర్తీ అవుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 101 బిలియన్ డాలర్ల విలువ గల మొబైల్ ఫోన్లు 43 శాతం, 12 శాతం చొప్పున కన్జ్యూమర్, ఇండస్ట్రీయల్ ఎలక్ట్రానిక్స్, 11 శాతం ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ తయారు చేస్తోంది ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ. వీటితోపాటు 8 శాతం ఆటో ఎలక్ట్రానిక్స్, మూడు శాతం ఎల్ఈడీ లైటింగ్, ఒక శాతం వేరబుల్స్ అండ్ ఇయరబుల్స్, ఒకశాతం పీసీబీఏస్ తయారు చేయాల్సి ఉంటుంది. త్వరితగతిన భారత్ ఎలక్ట్రానిక్ రంగం గ్లోబల్ ఎలక్ట్రానిక్ హబ్ గా అవతరిస్తోంది. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ లో భారత్ వాటా 3.3 శాతం కాగా, విదేశాలకు 2022-23లో భారత్ వాణిజ్య ఎగుమతుల్లో 5.3 శాతం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులేనని టీం లీజ్ డిగ్రీ అప్రెంటిస్ షిప్ చీఫ్ స్ట్రాటర్జీ ఆఫీసర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## జనవరి 6న భారత్ మార్కెట్లో రెడ్‌మీ 14సీ 5జీ ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌ను భారత్ తోపాటు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 2025 జనవరి ఆరో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరిస్తారు. రెడ్‌మీ 14 ఆర్ 5జీ ఫోన్‌ను పోలి ఉండే రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌లో లార్జ్, సెంటర్డ్ సర్క్యులర్ రేర్ కమెరా మాడ్యూల్ ఉంటుంది. ఏఐ బ్యాక్డ్ 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా సెన్సర్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. రెడ్‌మీ కంపెనీ వెబ్‌సైట్‌తోపాటు అమెజాన్‌లో ఈ ఫోన్ లభ్యం అవుతుంది. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ బ్లాక్, బ్లూ, పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది. 6.88 అంగుళాల ఎల్‌సీడీ ప్యానెల్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్ తో వస్తుంది. 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ పై పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. ఈ ఫోన్ రూ.12 వేల లోపు ధరకే లభిస్తుందని భావిస్తున్నారు. ఇంకా రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ ధర వివరాలు వెల్లడించలేదు.

# టెలికం సంస్థలకు ఇక్కట్లే టారీఫ్‌ల పెంపుతో కొత్త ఏడాదిలో సవాళ్లే !

### శాట్కామ్ సర్వీసెస్‌తో ధరల యుద్ధానికి అవకాశం

దేశీయ ప్రైవేట్ టెలికం సంస్థలకు కొత్త ఏడాదిలో ప్రధానంగా రెండు సవాళ్లు ఎదురుకావచ్చన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఆయా టెలికం కంపెనీలు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. అయితే ఇది రివర్స్ ఫైర్ అయిందన్న సంకేతాలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన టెలికం సంస్థల నుంచి కస్టమర్లు ఇతర సంస్థల్లోకి మారిపోతున్నారు. దీంతో వచ్చే ఏడాదీ ఈ జంపింగ్‌లుంటాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి ఇప్పటికే రిచార్జ్ ప్లాన్ల ధరలు ఠారెత్తిస్తున్నాయి. అయినప్పటికీ ఖర్చులు పెరిగాయన్న కారణాలతో టెలికం ఆపరేటర్లు ధరల భారాన్ని కస్టమర్లపై మోపుతూనే ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మధ్యలో ధరలు మరింత పెరగడంతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెద్ద ఎత్తునే పడిపోయింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో చార్జీలు 10 నుంచి 26 శాతం మేర పెరిగాయి. దీంతో ఆయా సంస్థలు 2.6 కోట్ల కస్టమర్లను కోల్పోయాయని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. మరోవైపు దాదాపు 68 లక్షల కస్టమర్లు ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ కనెక్షన్‌ను తీసుకున్నట్టు తేలింది. ఇప్పటికీ బీఎస్ఎన్ఎల్ 3జీ సర్వీసులనే ఇస్తుండగా, 4జీ సేవల విస్తరణ పనుల్లో ఉండటం గమనార్హం. అయినప్పటికీ కొత్త కస్టమర్లు వస్తున్నారంటే ధరల భారం ఏ స్థాయిలో ప్రైవేట్ కంపెనీలకు ప్రతికూలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

**శాట్కామ్‌ల ఎంట్రీతో..**



వచ్చే ఏడాది శాటిలైట్ ఆధారిత సేవల సంస్థలతోనూ టెలికం కంపెనీలకు మార్కెట్‌లో భారీగానే పోటీ ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ప్రధానంగా ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ రాకతో ప్రస్తుతం టెలికం సంస్థలకు పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న డాటా వ్యాపారానికి ఎదురుదెబ్బేనన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శాట్కామ్ సర్వీసులతో ధరల యుద్ధానికి వీలుందని, డాటా ధరలు ఇంకా పడిపోవచ్చని చెప్తున్నారు. ఇదే గనుక జరిగితే ప్రైవేట్ రంగ టెలికం సంస్థలకు నష్టాలే. 5జీ సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తూపోతున్న టెల్కోలు.. అందుకోసం రూ.70వేల కోట్లదాకా పెట్టుబడులు పెట్టాయి.

# అదిరిపోయే లుక్‌లో మారుతి కొత్త కార్లు 2025లో వచ్చేస్తున్నాయి




### 2025లో నాలుగు కార్లను విడుదల చేయనున్న సంస్థ

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్న సంస్థ..కొత్త ఏడాదిలో నయా మాడళ్లను విడుదల చేయబోతున్నది. ఢిల్లీ వేదికగా జరగనున్న వాహన పండుగలో ఈ కొత్త మాడళ్లను ప్రదర్శిస్తున్నది. వీటిలో తొలి ఎలక్ట్రిక్ వాహనంతోపాటు మూడు ఎస్‌యూవీ మాడళు ఉన్నాయి.

**వీటి వివరాలు..**

మారుతి ఈ-విటారా:దేశీయంగా ఈవీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మారుతి కూడా ఈ మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. వచ్చే నెలలో 17 నుంచి 22 వరకు ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో తన తొలి ఈ-విటారాను ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తున్నది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్లా బ్యాటరీ సామర్థ్యంతో రూపొందించిన ఈ కారు ధర రూ.22 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 550 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.25 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోసిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, 360-డిగ్రీల కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి.

**నయా గ్రాండ్ విటారా**

కాంప్యాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి నయా గ్రాండ్ విటారాను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది జూన్‌లో ప్రవేశపెట్టనున్న ఈ కారును సరికొత్తగా తీర్చిదిద్దినట్లు,ముఖ్యంగా ఇంటీరియర్ డిజైనింగ్, డ్యాష్‌బోర్డ్, ఐదు-ఏడుగురు కూర్చోవడానికి విధంగా డిజైన్ చేసింది.

**కొత్త బాలెనో**

ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోను మరింత ఆధునీకరించి విడుదల చేయడానికి సిద్ధమైంది మారుతి. మార్చి నెలలో అందుబాటులోకి రానున్న ఈ కారులో అతిపెద్ద టచ్‌స్క్రీన్, ఫుల్ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే,సింగిల్-ప్యాన్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, టైర్-ప్రెషర్ మానటరింగ్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో తీర్చిదిద్దింది.

**అప్‌గ్రేడ్ బ్రెజ్జా**

మూడేండ్ల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రెజ్జాను మళ్లీ ఆధునీకరించి మార్కెట్లో విడుదల చేయబోతున్నది సంస్థ. స్కోడా కైలాక్, కియా సైరోస్‌ల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి ఈ నయా మాడల్‌ను తెస్తున్నది.

# ఇన్వెస్టర్లకు లాభాల పంట బంగారం గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై రిటర్న్స్ ఎంతో తెలుసా



బంగారం అన్నా, బంగారం ఆభరణాలు అన్నా, వెండి అన్నా భారతీయులకు ఎంతో ఇష్టం. పండుగలు, కుటుంబ వేడుకలు, ఇతర పర్వదినాల సందర్భంగా భారతీయ మహిళలు బంగారం కొనుగోలుకు మొగ్గుచూపుతుంటారు. వీలు కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరించడానికి ఉత్సుకత ప్రదర్శిస్తుంటారు. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా కూడా బంగారం నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.63,870 పలికింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర రూ.79,200లకు చేరుకుంది. అంటే దాదాపు 24 శాతం బంగారం ధర పెరిగింది. ఇక కిలో వెండి ధర జనవరి ఒకటో తేదీన రూ.80 వేల వద్ద తచ్చాడితే శుక్రవారం రూ. 91,700 పలుకుతోంది. అంటే వెండి కొనుగోళ్లపై 16 శాతం రిటర్న్స్ లభిస్తున్నాయన్న మాట

**గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై 20 శాతం రిటర్న్స్**

బంగారం దిగుమతులను నిరుత్సాహ పర్చడానికి కేంద్రం ఈటీఎఫ్ లు తీసుకొచ్చింది. ఫిజికల్ బంగారంతోపాటు డిజిటల్ బంగారంగా భావించే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్లకు ఈ ఏడాది దాదాపు 20 శాతం రిటర్న్స్ అందించాయి. ఇక వెండి ఈటీఎఫ్స్ మీద 19.66 శాతం రిటర్న్స్ లభించాయి. వివిధ బ్యాంకులు, సంస్థలు నిర్వహించిన ఈ ఈటీఎఫ్ ఫండ్స్ 31 వరకూ ఉన్నాయి. గోల్డ్ ఈటీఎఫ్స్‌ల్లో అత్యధికంగా హెచ్డీఎఫ్సీ గోల్డ్ ఈటీఎఫ్ నుంచి 20.30 శాతం రిటర్న్స్ వస్తే, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 20.29 శాతం లాభాలు గడించి పెట్టింది. ఎస్బీఐ గోల్డ్ ఈటీఎఫ్ 19.94 శాతం, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్ కనిష్ఠంగా 19.66 శాతం రిటర్న్స్ మాత్రమే ఇన్వెస్టర్లకు అందించింది. ఇక 17 సిల్వర్ ఈటీఎఫ్ ల్లోనూ హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ మొదటి వరుసలో నిలిచింది. హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ లో పెట్టుబడులపై అత్యధికంగా 22.02 శాతం, నిప్పన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 20.33 శాతం, యూటీఐ సిల్వర్ ఈటీఎఫ్ 18.46 శాతం రిటర్న్స్ అందించాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల పెరుగుదలకు అనుగుణంగా ఈటీఎఫ్ విలువ కూడా పెరుగుతుంది.2023లో గోల్డ్ ఈటీఎఫ్ లు సరాసరి 13 శాతం రిటర్న్స్ అందిస్తే, సిల్వర్ ఈటీఎఫ్ ల నుంచి ఇన్వెస్టర్లు 4.17 శాతం లాభాలు సంపాదించారు.



## బ్యాంకింగ్, ఆటో షేర్ల దన్ను

బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లైన బీఎసఈ సెన్సెక్స్, ఎన్ఎసఈ నిఫ్టీ శుక్రవారం బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్ల దన్నుతో లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 226.59 పాయింట్ల లాభంతో 78,699.07 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 63.20 పాయింట్లు లాభపడి 23,813.40 పాయింట్ల వద్ద క్లోజైంది. వారం మొత్తానికి చూస్తే సెన్సెక్స్ 657.48 పాయింట్లు, నిఫ్టీ 225.90 పాయింట్ల మేరకు లాభపడింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com